సిరివెన్నెల

1. విధాత తలపున ప్రభవించినది

విధాత తలపున ప్రభవించినది అనాది జీవన వేదం...ఓం...

ప్రాణ నాడులకు స్పందననొసగిన ఆది ప్రణవనాదం...ఓం...

కనుల కొలనులో ప్రతిబింబించిన విశ్వరూప విన్యాసం...

ఎదకనుమలలో ప్రతిధ్వనించిన విరించి విపంచి గానం....ఆ..

సరసస్వరసుర ఝరీగమనమో సామవేద సారమిది...

నే పాడిన జీవన గీతం..ఈ గీతం..

విరించినై విరచించితిని ఈ కవనం..

విపంచినై వినిపించితిని ఈ గీతం....

ప్రాగ్దిశ వీణియ పైన దినకర మయూఖ తంత్రులపైన..

జాగృత విహంగ తతులే వినీల గగనపు వేదిక పైన...::2::

పలికిన కిలకిల స్వనముల స్వరగతి జగతికి శ్రీకారము కాగా..

విశ్వకార్యమునకిది భాష్యముగా....

విరించినై.....

జనించు ప్రతిశిశు గళమున పలికిన జీవన నాద తరంగం

చేతన పొందిన స్పందన ధ్వనించు హృదయ మృదంగధ్వానం...:2:

అనాదిరాగం ఆది తాళమున అనంత జీవన వాహిని గా..

సాగిన సృష్టి విలాసమునే,,,

విరించినై...

నా ఉచ్వాసం కవనం నా నిశ్వాసం గానం....

నా ఉచ్వాసం కవనం నా నిశ్వాసం గానం....



2. ఈ గాలి ఈ నేల

ఈ గాలి ఈ నేల ఈ ఊరు సెలయేరు(2)

నను గన్న నా వాళ్ళు ఆ....నను గన్న న వాళ్ళు నా కళ్ళ లోగిళ్ళు(2)

ఈ గాలి ఈ నేల

చిన్నారి గొరవంక కూసేను ఆ వంక

నా రాక తెలిసాక వచ్చేను నా వంక

ఎన్నాళ్ళో గడిచాక ఇన్నాళ్ళకు కలిసాక(2)

ఉప్పొంగిన గుండెల కేక ఎగసేను నింగి దాకా(2)

ఎగసేను నింగి దాకా....

ఈ గాలి ఈ నేల...

ఏనాడు ఏ శిల్పి కన్నాడో ఈ కలను

ఏ ఉలితో ఈ శిలపై నిలిపాడో ఈ కళను(2)

ఏ వలపుల తలపులతో తెలిపాడో ఈ కథను(2)

ఈ రాళ్ళే జవరాళ్లై ఇక నాట్యాలాడేను(2)

కన్నె మూగ మనసు కన్న స్వర్ణ స్వప్నమై

తళుకుమన్న తార చిలుకు కాంతి చినుకులై(2)

గగన గళము నుండి అమర గాన వాహిని(2)

జాలువారుతోంది ఇలా అమృత వర్షిణి..అమృత వర్షిణి...అమృత వర్షిణి

ఈ స్వాతి వానలో నా ఆత్మ స్నానమాడే

నీ మురళిలో నా హృదయమే స్వరములుగా మారే

3. మెరిసే తారలదే రూపం

మెరిసే తారలదే రూపం విరిసే పూవులదే రూపం

అది నా కంటికి శూన్యం

మనసున కొలువై మమతల నెలవై వెలసిన దేవిది ఏ రూపం

నా కన్నులు చూడని రూపం గుడిలో దేవత ప్రతి రూపం

నీ రూపం అపురూపం

ఎవరి రాకతో గళమున పాటల ఏరువాక సాగేనో

ఆ వసంత మాసపు కులగోత్రాలను ఎల కోయిల అడిగేనా

ఎవరి పిలుపుతో పులకరించి పురి విప్పి తనువు ఊగెనో

ఆ తొలకరి మేఘపు గుణగుణాలకై నెమలి వెదుకులాడేనా

నా కన్నులు చూడని రూపం గుడిలో దేవత ప్రతి రూపం

నీ రూపం అపురూపం

ప్రాణం పుట్టుక ప్రాణికి తెలియాలా

గానం పుట్టుక గాత్రం చూడాలా

ప్రాణం పుట్టుక ప్రాణికి తెలియాలా

గానం పుట్టుక గాత్రం చూడాలా

వెదురును మురళిగ మలచి ఈ వెదురును మురళిగ మలచి

నాలో జీవన నాదం పలికిన నీవే

నా ప్రాణ స్పందన

నీకే నా హృదయ నివేదన....

4. ఆది భిక్షువు వాడినేది కోరేది

ఆది భిక్షువు వాడినేది కోరేది

బూడిదిచ్చేవాడినేది అడిగేది (అది భిక్షువు)

ఏది కోరేది వాడినేది అడిగేది(2)

తీపి రాగాల కోకిలమ్మకు నల్ల రంగునలమిన వాడినేది కోరేది(2)

కరకు గర్జనల మేఘముల మేనికి మెరుపు హంగు కూర్చిన వాడినేది అడిగేది

ఏది కోరేది వాడినేది అడిగేది(2)

తేనెలొలికే పూల బాలలకు మూన్నాళ్ళ ఆయువిచ్చిన వాడినేది కోరేది(2)

బండ రాళ్ళను చిరాయువుగ జీవించమని ఆనతిచ్చిన వాడినేది అడిగేది

ఏది కోరేది వాడినేది అడిగేది(2)

గిరిబాలతో తనకు కళ్యాణమొనరింప దరిజేరు మన్మధుని మసి జేసినాడు

వాడినేది కోరేది

వర గర్వమున మూడు లోకాల పీడింప తలపోయు దనుజులను కరుణించినాడు

వాడినేది అడిగేది

ముఖ ప్రీతీ కోరేటి ఉబ్బు శంకరుడు వాడినేది కోరేది

ముక్కంటి ముక్కోపి

ముక్కంటి ముక్కోపి తిక్క శంకరుడు

5. ఆకాశంలో ఆశల హరివిల్లూ

ఆ..ఆ..ఆఆఆ..ఆ

ఆకాశంలో ఆశల హరివిల్లూ..

ఆనందాలే పూసిన పొదరిల్లూ

అందమైన ఆ లోకం అందుకోనా..

ఆదమరచి కలకాలం ఉండిపోనా

ఆకాశంలో ఆశల హరివిల్లూ..

ఆనందాలే పూసిన పొదరిల్లూ

మబ్బుల్లో తూలుతున్న మెరుపైపోనా.. వయ్యారివాన జల్లై దిగిరానా..

సంద్రంలొ పొంగుతున్న అలనైపోనా.. సందెల్లో రంగులెన్నో చిలికేనా..

పిల్లగాలే పల్లకీగా..దిక్కులన్నీ చుట్టీ రానా..

నా కోసం.. నవరాగాలే..నాట్యమాడెనుగా..

ఆకాశంలో ఆశల హరివిల్లూ..

ఆనందాలే పూసిన పొదరిల్లూ

స్వర్గాల స్వాగతాలు తెలిపే గీతం స్వప్నాల సాగరాల సంగీతం

ముద్దొచ్చే తారలెన్నో మెరిసే తీరం ముత్యాల తోరణాల ముఖద్వారం

శోభలూరే సోయగానా..చందమామా మందిరానా..

నా కోసం..సురభోగాలే..వేచి నిలిచెనుగా...

ఆకాశంలో ఆశల హరివిల్లూ..

ఆనందాలే పూసిన పొదరిల్లూ

అందమైన ఆ లోకం అందుకోనా..

ఆదమరచి కలకాలం ఉండిపోనా

ఆకాశంలో ఆశల హరివిల్లూ..

ఆనందాలే పూసిన పొదరిల్లూ



6. ఆనతి నీయరా హరా

ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ

ఆనతి నీయరా హరా

సన్నుతి సేయగా సమ్మతి నీయరా దొర సన్నిధి చేరగా ఆనతి నీయరా హరా

సన్నుతి సేయగా సమ్మతి నీయరా దొరా సన్నిధి చేరగా ఆనతి నీయరా హరా ఆ ఆ ఆ

నీ ఆన లేనిదే రచింప జాలున వేదాల వాణితో విరించి విశ్వ నాటకం

నీ సైగ కానిదే జగాన సాగున ఆయోగమాయతో మురారి దివ్య పాలనం

వసుమతిలో ప్రతి క్షణం పశుపతి నీ అధీనమై వసుమతిలో ప్రతి క్షణం పశుపతి నీ అధీనమై

కదులునుగా సదా సదాశివ ఆనతి నీయరా హరా ఆ ఆ ఆ

ని నీ స ని ప నీ ప మ గ స గా ఆనతి నీయరా అచలనాధ అర్చింతును రా ఆనతి నీయరా

పమ పని పమ పని పమ పని గమ పని

సని సగ సని సగ సని సగ పని సగ గమగసా నిపమ గమగస గమసని ఆనతి నీయరా

జంగమ దేవర సేవలు గొనరా మంగళదాయక దీవెనలిడరా

శాష్టంగము గా దండము చేతురా ఆనతి నీయరా

సానిప గమపనిపమ గమగ పప పప మపని పప పప గగమ గస సస

నిగస సస సస సగ గస గప పమ పస నిస గసని సగ సగ సని సగ సగ

పగ గగ గగ సని సగ గ గసగ గ పద గస గ మ స ని పమగ గ ఆనతి నీయరా

శంకర శంకించకురా వంక జాబిలిని జడను ముడుచుకొని

విషపు నాగులను చంకనెత్తుకొని నిలకడ నెరుగని గంగనేలి ఏ వంకలేని నావంకనొక్క

కడగంటి చూపు పడనీయవేని నీ కిన్కరునిక సేవించుకొందురా ఆనతి నీయరా

పప పమప నినిపమగస గగ పప పమప నినిపమగస గగ

గమపని గ మపనిస మ పనిసగ ని స ప ని మ పా గా మా స

పప పమప నినిపమగస గగ

గమపని గా మపనిస మా పనిసగ ని స ప ని మ ప మ గ స గా మ

పప పమప నినిపమగస గగా గమపని గమపని స మపనిసగని

గమపని గమపని స మపనిసగని స పని మ ప గ మ స గ మ

పప పమప నినిపమగస గగా గామపని గమాపాని స మపానిసగని

స పని మ ప గ మ స గ మ పప పమప నినిపమగస గ గా గా

గగ మామ పప నిగ తక తకిట తకదిమి మమ పప నినిసమ తక తకిట తకదిమి

పపనినిసస గని తక తకిట తకదిమి సపని మప గమ సగమ

పప పమప నినిపమగస గ గా

రక్షా ధర శిక్షా దీక్ష ద్రాక్ష విరూపక్ష నీ కృపావీక్షణాపేక్షత ప్రతీక్షణుపేక్ష చేయక

పరీక్ష చేయక రక్ష రక్ష అను ప్రార్ధన వినరా ఆనతి నీయరా హరా

సన్నుతి సేయగా సమ్మతి నీయరా దొరా సన్నిధి చేరగా ఆనతి నీయరా హరా ఆ ఆ ఆ ఆ ఆ ఆ ....

7. ఘల్లు ఘల్లు ఘల్లు

ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లె తుళ్ళు.. ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు.

నల్ల మబ్బు చల్లనీ చల్లని చిరుజల్లు.. 2

పల్లవించనీ నేలకు పచ్చని పరవళ్ళు!!

ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లె తుళ్ళు.. ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

వెల్లువొచ్చి సాగనీ తొలకరి అల్లర్లు.. 2 ఎల్లలన్నవే ఎరగని వేగంతో వెళ్ళు!!

ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లె తుళ్ళు.. ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

లయకే నిలయమై నీ పాదం సాగాలి..ఆహ హహ హహహ

మలయానిల గతిలో సుమబాలగ తూగాలి..ఆహహ ఆహహ

వలలో ఒదుగునా విహరించే చిరుగాలి?? సెలయేటికి నటనం నేర్పించే గురువేడీ??

తిరిగే కాలానికీ..ఆ ఆ ఆ ఆ ఆఆ ఆ ఆ ఆ ఆ

తిరిగే కాలానికి తీరొకటుంది..అది నీ పాఠానికి దొరకను అంది!!

నటరాజ స్వామి జటాజూటాలోకి చేరకుంటె..విరుచుకుపడు సురగంగకు విలువేముంది??

విలువేముంది??

ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లె తుళ్ళు.. ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

దూకే అలలకు ఏ తాళం వేస్తారు?ఆహ హహ హహహ

కమ్మని కలల పాట ఏ రాగం అంటారు?ఆహ హహహ..

అలలకు అందునా ఆశించిన ఆకాశం?? కలలా కరగడమా జీవితాన పరమార్ధం?

వద్దని ఆపలేరూ..ఆ ఆ ఆ, ఆ ఆ ఆ...ఆ ఆ ఆ, ఆ ఆ ఆ ..

వద్దని ఆపలేరు ఉరికే ఊహని .. హద్దులు దాటరాదు ఆశల వాహిని!!

అదుపెరగని ఆటలాడు వసంతాలు వలదంటే..విరి వనముల పరిమళముల విలువేముందీ??

విలువేముందీ??

ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లె తుళ్ళు..

ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

నల్ల మబ్బు చల్లనీ చల్లని చిరుజల్లు.. 2

పల్లవించనీ నేలకు పచ్చని పరవళ్ళు!!

ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లె తుళ్ళు..

ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

8. నేననీ నీవనీ

నేననీ నీవనీ వేరుగా లేమని చెప్పినా వినరా ఒకరైనా
నేను నీ నీడని నువ్వు నా నిజమని ఒప్పుకోగలరా ఎప్పుడైనా
రెప్ప వెనకాల స్వప్నం ఇప్పుడెదురయ్యే సత్యం తెలిస్తే
అడ్డుకోగలదా వేగం కొత్త బంగారు లోకం పిలిస్తే....

మొదటి సారి మదిని చేరి నిదుర లేపిన ఉదయమా
వయసులోని పసితనాన్ని పలకరించిన ప్రణయమా
మరీ కొత్తగా మరో పుట్టుక అనేటట్టుగా ఇది నీ మాయేనా

నేననీ నీవనీ వేరుగా లేమని చెప్పినా వినరా ఒకరైనా
నేను నీ నీడని నువ్వు నా నిజమని ఒప్పుకోగలరా ఎప్పుడైనా
రెప్ప వెనకాల స్వప్నం ఇప్పుడెదురయ్యే సత్యం తెలిస్తే
అడ్డుకోగలదా వేగం కొత్త బంగారు లోకం పిలిస్తే....

పదము నాది పరుగు నీది రథము వెయ్యిరా ప్రియతమా
తగువు నాది తెగువ నీది గెలుచుకో పురుషోత్తమా
నువ్వే దారిగా నేనే చేరగా ఎటూ చూడక వెనువెంటనే రానా

నేననీ నీవనీ వేరుగా లేమని చెప్పినా వినరా ఒకరైనా
నేను నీ నీడని నువ్వు నా నిజమని ఒప్పుకోగలరా ఎప్పుడైనా
రెప్ప వెనకాల స్వప్నం ఇప్పుడెదురయ్యే సత్యం తెలిస్తే
అడ్డుకోగలదా వేగం కొత్త బంగారు లోకం పిలిస్తే....

9. ద్వాపరమంతా సవతుల సంతా

ద్వాపరమంతా సవతుల సంతా జ్ఞాపకముందా గోపాలా
కలియుగమందూ ఇద్దరి ముందూ శిలవయ్యావే స్త్రీలోల
కాపురాన ఆపదలని ఈదిన శౌరీ ఏదీ నాకూ చూపవా ఒక దారీ
నారీ నారీ నడుమ మురారీ నారీ నారీ నడుమ మురారీ
ఇరువురు భామల కౌగిలిలో స్వామి ఇరుకున పడి నీవు నలిగితివా...2
వలపుల వానల జల్లులలో స్వామీ తలమున కలుగా తడిసితివా
చిరుబురులాడేటి శ్రీదేవి నీ శిరసును వంచిన కథ విన్నా
రుసరుసలాడేటి భూదేవి నీ పరువును తీసినా కథ విన్నా
గోవిందా..ఆ గోవిందా..ఆ గోవిందా..
సాగిందా జోడు మధ్యల సంగీతం బాగుందా భామలిద్దరి భాగోతం
ఇంటిలోన పోరంటే ఇంతింత కాదయా అన్నాడు ఆ యోగి వేమనా
నా తరమా భవసాగర మీదనూ అన్నాడు కంచెర్ల గోపన్న
పరమేశా గంగ విడుము పార్వతి చాలున్
ఆ మాటను విని ముంచకు స్వామీ గంగన్
ఇంతులిద్దరైనప్పుడు ఇంతే గతిలే సవతుల సంగ్రామంలో పతులది వెనకడుగే...2
ఇరువురు భామల కౌగిళిలో స్వామి ఇరుకున పడి నీవు నలిగితివా
భామ కాలు తాకిందా కృష్ణుడే గోవిందా అన్నాడు ఆ నంది తిమ్మనా
ఒక మాట ఒక బాణము ఒక సీత నాదని అన్నాడు సాకేత రామన్న
ఎధునాథా భామ విడుము రుక్మిణి చాలున్ రఘునాథా సీతను గొని విడు శూర్పనఖన్
రాసలీలలాడాలని నాకు లేదులే భయభక్తులు ఉన్న భామ ఒకతే చాలులే
ఇరువురు భామల కౌగిళిలో స్వామి ఇరుకున పడి నీవు నలిగితివా
వలపుల వానల జల్లులలో స్వామీ తలమున కలుగా తడిసితివా
గోవిందా..ఆ గోవిందా..ఆ గోవిందా..

10. నిగ్గదీసి అడుగు

నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ
మారదు లోకం మారదు కాలం
గాలివాటు గమనానికి కాలిబాట దేనికి
గొర్రెదాటు మందకి నీ జ్ఞానబోధ దేనికి
ఏ చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠం
ఏ క్షణాన మార్చుకుంది చిచ్చుల మార్గం
రామబాణమార్పిందా రావణ కాష్టం
కృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రం
పాత రాతి గుహలు పాల రాతి గృహాలైనా
అడవి నీతి మారిందా ఎన్ని యుగాలైనా
వేట అదే వేటు అదే నాటి కథే అంతా
నట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతా
బలవంతులె బ్రతకాలనే సూక్తి మరవకుండ
శతాబ్దాలు చదవలేద ఈ అరణ్య కాండ



11. అహో ఒక మనసుకు నేడే

అహో ఒక మనసుకు నేడే పుట్టినరోజు అహో తన పల్లవి పాడే చల్లని రోజు

ఇదే ఇదే కుహూస్వరాల కానుక మరో వసంత గీతిక జనించు రోజు

అహో ఒక మనసుకు నేడే పుట్టినరోజు అహో తన పల్లవి పాడే చల్లని రోజు

మాటా పలుకు తెలియనిది మాటున ఉండే మూగమది

కమ్మని తలుపుల కావ్యమయే కవితలు రాసే మౌనమది

రాగల రోజుల ఊహలకి స్వాగతమిచ్చే రాగమది

శ్రుతిలయలెరగని ఊపిరికి స్వరములు కూర్చే గానమది

రుతువుల రంగులు మార్చేది కల్పన కలిగిన మది భావం

బ్రతుకును పాటగా మలిచేది మనసున కదిలిన మృదునాదం

కలవని దిక్కులు కలిపేది నింగిని నేలకు దింపేది

తనే కదా వారధి క్షణాలకే సారథి మనస్సనేది

అహో ఒక మనసుకు నేడే పుట్టినరోజు అహో తన పల్లవి పాడే చల్లని రోజు

చూపులకెన్నడు దొర క నిది రంగూరూపూ లేని మది

రెప్పలు తెరవని కన్నులకు స్వప్నాలెన్నో చూపినది

వెచ్చని చెలిమిని పొందినది వెన్నెల కళ గల నిండుమది

కాటుక చీకటి రాతిరికి బాటను చూపే నేస్తమది

చేతికి అందని జాబిలిలా కాంతులు పంచే మణిదీపం

కొమ్మల చాటున కోయిలలా కాలం నిలిపే అనురాగం

అడగని వరములు కురిపించి అమృతవర్షిణి అనిపించే

అమూల్యమైన పెన్నిధి శుభోదయాల సన్నిధి మనస్సనేది

అహో ఒక మనసుకు నేడే పుట్టినరోజు

అహో తన పల్లవి పాడే చల్లని రోజు

ఇదే ఇదే కుహూ స్వరాల కానుక

మరో వసంత గీతిక జనించు రోజు

12. ఆకాశం దిగివచ్చి

ఆకాశం దిగివచ్చి మబ్బులతో వెయ్యాలి మన పందిరి (2)

ఊరంతా చెప్పుకునే ముచ్చటగా జరగాలి పెళ్లంటే మరి

చెరి సగమవమని మనసులు కలుపుతు తెర తెరిచిన తరుణం

ఇది వరకెరగని వరసలు కలుపుతు మురిసిన బంధు జనం

మా ఇళ్ల లేత మావిళ్ల తోరణాలన్నీ పెళ్లి శుభలేఖలే

అక్షింతలేసి ఆశీర్వదించమను పిలుపులైనవీ గాలులే ॥ఆకాశం॥

చెంపలో విరబూసే అమ్మాయి సిగ్గు దొంతరలు

ఆ సొంపులకు ఎరవేసే అబ్బాయి చూపు తొందరలు

ఏ వరాలు ఈ జవరాలై జతపడు సమయంలో

వాన విల్లే వధువుగ మారి ఒదిగిన వేడుకలో

తన సరసన విరిసిన సిరి సిరి సొగసుల కులుకుల కలువకు కానుకగా

ఎద సరసున ఎగిసిన అలజడి అలలే తాకగా

ధీంతక దీంతక దీంతక తకధీం (2) ॥ఆకాశం॥

విన్న వారెవరసలు సన్నాయి వారి సంగతులు

సన సన్నగా రుసరుసలు వియ్యాల వారి బుసబుసలు

సందు చూసి చక చక ఆడె జూద శిఖామణులు

పందిరంతా ఘుమఘుమలాడే విందు సువాసనలు

తమ నిగ నిగ నగలను పదుగురి ఎదురుగా ఇదిగిదిగో అని చూపెడుతూ

తెగ తిరిగే తరుణుల తికమక పరుగులు చూడగా ॥ఆకాశం॥

13. అలా చూడు ప్రేమలోకం

అలా చూడు ప్రేమలోకం పిలుస్తున్నది

కలే నేడు తీపి నిజమై ఫలిస్తున్నది

ప్రపంచమంతా దాటేద్దాం పద అన్నది

ప్రేమించుకుందాం రా నేస్తం

మన వయస్సు తపస్సు తరించు వరమిది ॥అలా॥

ప్రతీ జన్మ నీతోనే ముడేశాడు బ్రహ్మ

అనే నమ్మి నీ పేరే జపించాను లేమ్మా

అదే పాట నా దాకా ఎలా చేరెనమ్మా

ప్రతిబాట నావైపే నిన్నే పంపెనమ్మా

నిరంతరం నీ ఊసేదో నను రమ్మన్నది

ప్రతీక్షణం నీ ధ్యాసేగా కలవరించి వరించి రప్పించుకున్నది ॥అలా॥

అలల్లాంటి ఈ రాగం నువ్వే నేర్పలేదా

తుఫానంటి ఈ వేగం నువ్విచ్చింది కాదా

వెలే వేసి లోకాన్ని ఎటో వెళ్లిపోదాం

ఏదో చేసి కాలాన్ని అలా ఆగమందాం

రహస్య రాజ్యం చేరే జత కథే ఇదీ

సుఖాల తీరం కోరే మన ప్రయాణమివాళ ఫలించు క్షణమిది

॥అలా॥

14. అలనాటి రామ చంద్రుడి

అలనాటి రామ చంద్రుడికన్నింటా సాటి

ఆ పలనాటీ బాల చంద్రుడి కన్నా అన్నింట మేటి ...2

అనిపించే అరుదైన అబ్బాయికి మనువండీ...ఆ..ఆ..ఆ

తెలుగింటి పాలసంద్రము కనిపెంచిన కూన

శ్రీహరి ఇంటి దీపమల్లే కనిపించిన జాణ...2

అటువంటి అపరంజి అమ్మాయిని కనరండీ..ఆ..ఆ..ఆ

చందమామా చందమామా కిందికి చూడమ్మా

ఈ నేలమీది నెలరాజుని చూసీ నివ్వెరబోవమ్మా

వెన్నెలమ్మా వెన్నెలమ్మా వన్నెలు చాలమ్మా మా అన్నులమిన్నకు సరిగా లేవని వెల వెల బోవమ్మా

పుత్తడి బొమ్మకు పుస్తెలు కడుతూ పురుషుడి మునివేళ్ళు

పచ్చని మెడపై వెచ్చగ రాసెను చిలిపి రహస్యాలు నేలకు జారిన తారకలై ముత్యాల తలంబ్రాలు

ఇద్దరి తలపును ముద్దగ తడిపెను తుంటరి జలకాలు

అందాల జంట అందరి కంటికి విందులు చేసే సమయాన

కళ కళ జంటను పదిమంది చూడంది తళ తళ మెరిసిన ఆనందపు తడి చూపుల అక్షింతలేయండి

సీతారాముల కళ్యాణంలా కనిపిస్తూ ఉన్నా విరగలేదు ఆ శివుని విల్లు ఈ పెళ్ళి మండపానా

గౌరి శంకరులేకమైన సుముహూర్తమల్లే ఉన్నా మరగలేదు మన్మథుని ఒళ్ళు ఈ చల్లని సమయానా

దేవుళ్ళ పెళ్ళి వేడుకలైనా ఇంత ఘనంగా జరిగేనా

అనుకొని కనివిని ఎరుగని పెళ్ళికి జనమంతా రారండి

తదుపరి వివరములడగక బందువులంతా కదలండి

చందమామా చందమామా కిందికి చూడమ్మా

ఈ నేలమీది నెలరాజుని చూసీ నివ్వెరబోవమ్మా

వెన్నేలమ్మా వెన్నేలమ్మా వన్నెలు చాలమ్మా

మా అన్నులమిన్నకు సరిగా లేవని వెల వెల బోవమ్మా

15. అల్లంత దూరాన

అల్లంత దూరాన ఆ తారకా కళ్మెదుట నిలిచింద ఈ తీరుగా

అరుదైన చిన్నారిగా కోవెల్లో దేవేరిగా గుండెల్లో కొలువుండగా

భూమి కనలేదు ఇన్నాళ్ళుగా ఈమెలా ఉన్న ఏపోలికా

అరుదైన చిన్నారిగా కోవెల్లో దేవేరిగా గుండెల్లో కొలువుండగా

అల్లంత దూరాన ఆ తారకా

కళ్మెదుట నిలిచింద ఈ తీరుగా

కన్యాదానంగా ఈ సంపద చేపట్టే ఆ వరుడూ శ్రీహరి కాడా

పొందాలనుకున్నా పొందే వీలుందా అందరికి అందనిది సుందరి నీడా

ఇందరి చేతులు పంచిన మమతా పచ్చగ పెంచిన పూలత

నిత్యం విరిసే నందనమవగా

అందానికే అందమనిపించగా దిగివచ్చెనో ఏమో దివి కానుక

అరుదైన చిన్నారిగా కోవెల్లో దేవేరిగా గుండెల్లో కొలువుండగా

తన వయ్యారంతో ఈ చిన్నది లాగిందో ఎందరిని నిలబడనీకా

ఎన్నో ఒంపుల్తో పొంగే ఈ నది తనే మదిని ముంచిందో ఎవరికి ఎరుకా

తొలిపరిచయమొక తియ్యని కలగా నిలిపిన హృదయమే సాక్షిగా

ప్రతి జ్ఞాపకం దీవించగా చెలి జీవితం వెలిగించగా

అల్లంత దూరాన ఆ తారకా

కళ్మెదుట నిలిచింద ఈ తీరుగా

16. అలుపన్నది ఉందా

అలుపన్నది ఉందా ఎగిరే అలకు ఎదలోని లయకు

అదుపన్నది ఉందా కలిగే కలకు కరిగే వరకు

మెలికలు తిరిగే నది నడకలకు

మరి మరి ఉరికే మది తలపులకు

ల ల ల ల లలలలలలలా

||అలుపన్నది||

నా కోసమె చినుకై కరిగి ఆకాశమే దిగదా ఇలకు

నా సేవకే సిరులే చిలికి దాసోహమే అనదా వెలుగు

ఆరారు కాలాల అందాలు బహుమతి కావా నా ఊహలకు

కలలను తేవా నా కన్నులకు

ల ల ల ల లలలలలలలా

||అలుపన్నది||

నీ చూపులే తడిపే వరకు ఏమైనదో నాలో వయసు

నీ ఊపిరే తగిలే వరకు ఎటు ఉన్నదో మెరిసే సొగసు

ఏడేడు లోకాల ద్వారలు తలుపులు తెరిచే తరుణం కొరకు

ఎదురుగ నడిచే తొలి ఆశలకు

ల ల ల ల లలలలలలలా

||అలుపన్నది||

17. అమ్మాయి ముద్దు ఇవ్వందే

తన నన నన తననన నననన

తన నన నన త త త

తన నన నన తననన నననన

తన నన నన త త త

అమ్మాయి ముద్దు ఇవ్వందే ఈ రేయి తెల్లవారనివ్వనంతే

అబ్బాయి నీ ముద్దు చెల్లించితే అమ్మమ్మమ్మో గొడవలే

ముద్దిమంది బుగ్గ వద్దంటూ అడ్డం రాకే నువ్వు సిగ్గులేని సిగ్గా

ముద్దింమంటే బుగ్గ అగ్గిల్లె వస్తే ఆగేదెట్టా హద్దు పొద్దు వద్దా

మోజు లేదనకు ఉందనుకో ఇందరిలో ఎలా మనకు

మోగి పొమ్మనకూ చీకటిలో ఇద్దరమే ఉన్నామనుకో

చూడదా.హ సహించని వెన్నెల హా హా హా

దహించిన కన్నుల కళ్ళు మూసేసుకో హాయిగా

అమ్మాయి ముద్దు ఇవ్వందే ఈ రేయి తెల్లవారనివ్వనంతే

పారిపోను కదా అదిసరే అసలు కథ అవ్వాలి కదా

ఏది ఆ సరదా అన్నిటికి సిద్ధపడే వచ్చాను కదా

అందుకే అటూ ఇటూ చూడకు సుఖాలను వీడకు

తొందరేముందిలే విందుకు

ముద్దిమంది బుగ్గ వద్దంటూ అడ్డం రాకే నువ్వు సిగ్గులేని సిగ్గా

ముద్దింమంటే బుగ్గ అగ్గిల్లె వస్తే ఆగేదెట్టా హద్దు పొద్దు వద్దా

అమ్మాయి ముద్దు ఇవ్వందే ఈ రేయి తెల్లవారనివ్వనంతే

అబ్బాయి నీ ముద్దు చెల్లించితే అమ్మమ్మమ్మో గొడవలే

ముద్దిమంది బుగ్గ వద్దంటూ అడ్డం రాకే నువ్వు సిగ్గులేని సిగ్గా

ముద్దింమంటే బుగ్గ అగ్గిల్లె వస్తే ఆగేదెట్టా హద్దు పొద్దు వద్దా

18. అపురూపమైనదమ్మ ఆడజన్మ

కార్యేషుదాసి కరణేషు మంత్రి భోజ్యేషు మాత శయనేషు రంభ

అపురూపమైనదమ్మ ఆడజన్మ

ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మా 2

మగవాని బ్రతుకులో సగపాలు తనదిగా జీవితం అంకితం చేయగా..

అపురూపమైనదమ్మ ఆడజన్మ

ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మా

పసుపు తాడు ఒకటే మహాభాగ్యమై బ్రతుకుతుంది పడతి పతే లోకమై

మగని మంచి కోసం పడే ఆర్తిలో సతిని మించగలరా మరే ఆప్తులు

ఏ పూజ చేసినా ఏ నోము నోచినా

ఏ స్వార్థము లేని త్యాగం భార్యగా రూపమే పొందగా..

అపురూపమైనదమ్మ ఆడజన్మ ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మా ...2

కలిమిలేములన్నీ ఒకే తీరుగా కలిసి పంచుకోగా సదా తోడుగా

కలిసి రాని కాలం వెలి వేసినా విడిచి పోని బంధం తనై ఉండగా

సహధర్మచారిణి సరిలేని వరమణి

సత్యాన్ని కనలేని నాడు

మోడుగా మిగలడా పురుషుడు..

అపురూపమైనదమ్మ ఆడజన్మ ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మా ...2

మగవాని బ్రతుకులో సగపాలు తనదిగా

జీవితం అంకితం చేయగా..

కార్యేషుదాసి కరణేషు మంత్రి

భోజ్యేషు మాత శయనేషు రంభ

19. బలపం పట్టి భామ

బలపం పట్టి భామ బళ్ళో అ,ఆ,ఇ,ఈ నేర్చుకుంటా.. పంతం పట్టీ ప్రేమ ఒళ్ళో ఆహా, ఒహో పాడుకుంటా..

అం, అః అంటా అమ్మడూ..హొయ్యరే హొయ్యరే హొయ్ కం అః ఉండేటప్పుడూ..

బుజ్జి పాపాయీ..పాఠాలు నేర్పించు పైటమ్మ ప్రణయాలతో!!

సరసం ఇంక ఎక్కువైతే ఛఛ ఛీఛీ తప్పదయ్యె..

అపుడే ఇట్టా ప్రేమ బళ్ళో అయితే గియితే ఎందుకయ్యో??

అచ్చులే అయ్యాయిప్పుడూ హొయ్యారె హొయ్యారె హో.. హల్లుల్లో హల్లో ఎప్పుడూ??

ఎట్టాగుందే పాప తొలి చూపే చుట్టుకుంటే? ఏదో కొత్త ఊపే ఎటువైపో నెట్టేస్తుంటే!!

ఉండుండి ఎటుంచో ఒక నవ్వే తాకుతోంది మొత్తంగా ప్రపంచం మహా గమ్మత్తుగా ఉంది!!

పేమంటే ఇంతేనేమో బాగుందే ఏమైనా నాక్కూడా కొత్తేనయ్యో.. ఏం చేద్దాం ఈ పైనా??

కాస్తైనా.. కంగారు తగ్గాలి, కాదన్ను ఏం చేసినా..

సరసం ఇంక ఎక్కువైతే ఛఛ ఛీఛీ తప్పదయ్యె..

అపుడే ఇట్టా ప్రేమ బళ్ళో అయితే గియితే ఎందుకయ్యో??

అం, అః అంటా అమ్మడూ..హొయ్యరే హొయ్యరే హొయ్ కం అః ఉండేటప్పుడూ..అరె రె ఓహోహో!!

తుప్పల్లో తుపాకి సడి ఎట్టా రేగుతుందో రెప్పల్లో రహస్యం పడి అట్టా అయిందయ్యో..

కొమ్మల్లో కుకులే మన స్నేహం కోరుతుంటే.. కొండల్లో ఎఖోలే మనం ఎట్టా ఉన్నాం అంటే..

అడివంతా అత్తారిల్లే నీకైనా నాకైనా.. ఎవరెవరో అత్తా మామా వరసెట్టా తెలిసేనే??

అందాకా.. ఆ మర్రి అత్తమ్మ. ఈ మద్ది మామనుకో..

బలపం పట్టీ భామ బళ్ళో అ,ఆ,ఇ,ఈ నేర్చుకుంటా.. పంతం పట్టీ ప్రేమ ఒళ్ళో ఆహా, ఒహో పాడుకుంటా..

అచ్చులే అయ్యాయిప్పుడూ హొయ్యారె హొయ్యారె హో హల్లుల్లో హల్లో ఎప్పుడూ??

పిచ్చీ బుజ్జాయి..అల్లర్లు తగ్గించీ ఒళ్ళోన బజ్జోవయ్యో!!

బలపం పట్టీ భామ బళ్ళో అ,ఆ,ఇ,ఈ నేర్చుకుంటా

అపుడే ఇట్టా ప్రేమ బళ్ళో అయితే గియితే ఎందుకయ్యో??

అం, అః అంటా అమ్మడూ..హొయ్యరే హొయ్యరే హొయ్

హల్లుల్లో హల్లో ఎప్పుడూ??

తననతన్న తాన నన్నా తందాననన్నా తందాననన్నా..

తననతన్న తాన నన్నా తందాననన్నా తందాననన్నా..

తందనా తందా నన్నానా..అరె హొయ్యారె హొయ్యారె హోయ్..

తందనా తందా నన్నానా..ఓహో ఒహో హోయ్!!

20. భద్రం బి కేర్ ఫుల్ బ్రదరూ

భద్రం బి కేర్ ఫుల్ బ్రదరూ భర్తగా మారకు బ్యాచిలరూ

షాదీ మాటే వద్దు గురూ సోలే బ్రతుకే సో బెటరూ 2

ఆలికి మెళ్ళో ముళ్ళేశానని ఆనందించే మగవారు

ఆ తాడే తమ ఉరితాడన్నది ఆలోచించక చెడుతారు

మొగుడయ్యే ముహూర్తమే మగాడి సుఖాల ముగింపు చాప్టరు

భద్రం బి కేర్ ఫుల్ బ్రదరూ భర్తగా మారకు బ్యాచిలరూ

షాదీ మాటే వద్దు గురూ సోలే బ్రతుకే సో బెటరూ

వంటకని వైఫెందుకురా హోటళ్ళే చాలు .. ఒంటికని ఒకటా రెండా అంగడి అందాలు

కోతికి ఉందా కోడికి ఉందా ఈ పెళ్ళాచారం

జంటలు కట్టే జంతువులెరగవు వెడ్డింగ్ విడ్డూరం .. ఎందుకు మనకీ గ్రహచారం

భద్రం బి కేర్ ఫుల్ బ్రదరూ భర్తగా మారకు బ్యాచిలరూ

షాదీ మాటే వద్దు గురూ సోలే బ్రతుకే సో బెటరూ

చచ్చీ చెడి డే అండ్ నైటు చాకిరి చేస్తావు ... తెచ్చినది డార్లింగ్ దెయ్యం చేతిలో పోస్తావు

బీడీ కోసం బీబీ ముందు దేహీ అంటావు

గాడిని దాటని గానుగ ఎద్దై బతికేం చేస్తావు .. బాండేడ్ బానిసవౌతావు

పులి లాగే పెళ్ళికి కూడా లెటర్స్ రెండేరా .. పర్వాలేదని పక్కకు వెడితే ఫలారమైపోరా

ఈది అమీను సదాం హుస్సేను హిట్లర్ ఎట్సెట్రా

ఇంట్లో వున్నా పెళ్ళాం కన్నా డిక్టేటర్లట్రా ... అంతటి డిక్టేటర్లట్రా

భద్రం బి కేర్ ఫుల్ బ్రదరూ భర్తగా మారకు బ్యాచిలరూ

షాదీ మాటే వద్దు గురూ సోలే బ్రతుకే సో బెటరూ

21. భం భం భోలే

భం భం భోలే శంఖం మొగెలే ... ఢం ఢం ఢోలే చెలరేగిందిలే ... 2

తద్దనకదిన దరువై సందడి రేగనీ పాద్దు ఎరుగని పరుగై ముందుకు సాగనీ

తద్దనకదిన దరువై సందడి రేగనీ పాద్దు ఎరుగని పరుగై ముందుకు సాగనీ

విలాసంగా శివానంద లహరి మహాగంగ ప్రవాహంగా మారి

విశాలాక్షి సమేతంగా చేరి వరాలిచ్చే కాశీపురి

భం భం భోలే శంఖం మొగెలే ... ఢం ఢం ఢోలే చెలరేగిందిలే

తద్దనకదిన దరువై సందడి రేగనీ పాద్దు ఎరుగని పరుగై ముందుకు సాగనీ

విలాసంగా శివానంద లహరి మహాగంగ ప్రవాహంగా మారి

విశాలాక్షి సమేతంగా చేరి వరాలిచ్చే కాశీపురి

భం భం భోలే భం భం భోలే భం భం భోలే భోలే నా ... 2

భోలే నాచే చమక్ చమాచం ... భోలే నాచే చమక్ చమాచం

వరణాసిని వర్ణించే నా గీతిక ... నాటి శ్రీనాథుని కవితై వినిపించగా

ముక్తికై మార్గం చూపే మణికర్ణిక అల్లదే అందినాయి చిరుకంటిక

డమకు డమకాలై ఎద లయలే విడుదల చేయగా ... ప్రతి అడుగు తరిస్తోంది ప్రదక్షిణగా

విలాసంగా శివానంద లహరి మహాగంగ ప్రవాహంగా మారి

విశాలాక్షి సమేతంగా చేరి వరాలిచ్చే కాశీపురి

కార్తీక మాసాన వేవేల దీపాల వెలుగంతా శివలీల కాదా

ప్రియమార మదిలోన ఈశ్వరుని ధ్యానిస్తే మన కష్టమే తొలగిపోదా

ఎదురయ్యే శిల ఏదైనా శివలింగమే ... మన్ను కాదు మహాదేవి వరదానమే

చిరంజీవిగా నిలిచింది ఈ నగరమే ... చరితలకు అందనిది ఈ కైలాసమే

గాలిలో నిత్యం వినలేదా ఆ ఓంకారమే ... గంగలో నిత్యం కనలేదా శివకారుణ్యమే

తరలిరండి తెలుసుకోండి ఆ శివమహిమ

విలాసంగా శివానంద లహరి మహాగంగ ప్రవాహంగా మారి

విశాలాక్షి సమేతంగా చేరి వరాలిచ్చే కాశీపురి

భం భం భోలే శంఖం మొగెలే ...ఢం ఢం ఢోలే చెలరేగిందిలే

తద్దనకదిన దరువై సందడి రేగనీ పాద్దు ఎరుగని పరుగై ముందుకు సాగనీ

తద్దనకదిన దరువై సందడి రేగనీ పాద్దు ఎరుగని పరుగై ముందుకు సాగనీ

విలాసంగా శివానంద లహరి మహాగంగ ప్రవాహంగా మారి

విశాలాక్షి సమేతంగా చేరి వరాలిచ్చే కాశీపురి

22. చక్రవర్తికీ వీధి బిచ్చగత్తెకీ

చక్రవర్తికీ వీధి బిచ్చగత్తెకీ బంధువౌతాననీ అంది మనీ మనీ

అమ్మ చుట్టమూ కాదూ అయ్య చుట్టమూ కాదు అయినా అన్నీ అంది మనీ మనీ

పచ్చనోటుతో లైపు లక్ష లింకులు పెట్టుకుంటుందని అంది మనీ మనీ

పుట్టడానికీ పాడే కట్టడానికి మధ్య అంతా తనే అంది మనీ మనీ

కాలం ఖరీదు చేద్దాం పదండి అంది మనీ మనీ

తైలం తమాషా చూద్దాం పదండి అంది మనీ మనీ

డబ్బుని లబ్ డబ్బని గుండెల్లో పెట్టుకోరా ... దీక్షగా ధనలక్ష్మిని లవ్వాడి కట్టుకోరా

చక్రవర్తికీ వీధి బిచ్చగత్తెకీ బందువౌతాననీ అంది మనీ మనీ

అమ్మ చుట్టమూ కాదూ అయ్య చుట్టమూ కాదు అయినా అన్నీ అంది మనీ మనీ

ఇంటద్దె కట్టవా నా తండ్రీ నో ఎంట్రీ వీధి వాకిట్లో

దొంగల్లే దూరాలి సైలెంట్లీ నీ ఇంట్లో చిమ్మ చీకట్లో

అందుకే పదా బ్రదర్ మనీ వేటకీ ... అప్పుకే పదా బ్రదర్ ప్రతీ పూటకి

రోటీ కపడా రూము అన్నీ రూపీ రూపాలే

సొమ్ముని శరణమ్మని చరణమ్ము నమ్ముకోరా ... దీక్షగా ధనలక్ష్మిని లవ్వాడి కట్టుకోరా

చక్రవర్తికీ వీధి బిచ్చగత్తెకీ బందువౌతాననీ అంది మనీ మనీ

అమ్మ చుట్టమూ కాదూ అయ్య చుట్టమూ కాదు అయినా అన్నీ అంది మనీ మనీ

ప్రేమించుకోవచ్చు దర్జాగా పిక్చర్లో పేద హీరోలా

డ్రీమించుకోవచ్చు ధీమాగా డ్రామాలో ప్రేమ స్టోరీలా

పార్కులో కనే కలే ఖరీదైనది ... బ్లాకులో కొనే వెలే సినీ ప్రేమదీ

చూపించరుగా ఫ్రేషో వేసి ప్రేమికులెవ్వరికీ ... జీవితం ప్రతి నిమిషమూ సొమ్మిచ్చి పుచ్చుకోరా

దీక్షగా ధనలక్ష్మిని లవ్వాడి కట్టుకోరా

చక్రవర్తికీ వీధి బిచ్చగత్తెకీ బందువౌతాననీ అంది మనీ మనీ

అమ్మ చుట్టమూ కాదూ అయ్య చుట్టమూ కాదు అయినా అన్నీ అంది మనీ మనీ

కాలం ఖరీదు చేద్దాం పదండి అంది మనీ మనీ

తైలం తమాషా చూద్దాం పదండి అంది మనీ మనీ

డబ్బుని లబ్ డబ్బని గుండెల్లో పెట్టుకోరా ... దీక్షగా ధనలక్ష్మిని లవ్వాడి కట్టుకోరా

అ..డబ్బురా డబ్బు డబ్బు రా

డబ్బు డబ్బే డబ్బు డబ్బు రా

23. చంద్రుళ్ళో ఉండే కుందేలు

చంద్రుళ్ళో ఉండే కుందేలు కిందికొచ్చిందా

కిందికొచ్చి నీలా మారిందా... తందానే తందానే

చుక్కల్లో ఉండే జీగేలు నిన్ను మెచ్చిందా

నిన్ను మెచ్చి నీలో చేరిందా... తందానే తందానే

నువ్వలా సాగే తోవంతా నావలా తూగే నీ వెంటా ఏవంటా

నువ్వెళ్ళే దారే మారిందా నీవల్లే తీరే మారే ఏరై పారిందేమో నేలంతా

ఓ.. ఓ.. ||చంద్రుళ్ళో||

గువ్వలా దూసుకు వచ్చావే తొలి యవ్వనమా తెలుసా ఎక్కడ వాలాలో

నవ్వుల్నే తీసుకువచ్చావే ఈడు సంబరమా తెలుసా ఎవ్వరికివ్వాలో... ఓ...

గగగ.. రిగారిససా.. సానినిసా.. గగగ.. రిగారిససా...

కూచిపూడి అన్నపదం కొత్త ఆట నేర్చిందా పాపలాంటి లేత పదం పాఠశాలగా

కూనలమ్మ జానపదం పల్లెదాటి వచ్చిందా జావళీల జాణతనం ఆమె చూపగా

కుంచెలో దాగే చిత్రాలు ఎదురొచ్చేలా అంతటా ఎన్నో వర్ణాలు

మంచులో దాగే చైత్రాలు బదులిచ్చేలా ఇంతలా ఏమో రాగాలు

ఆకతాయి సందడిగా ఆగలేని తొందరగా సాగుతున్న ఈ పయనం ఎంతవరకో

రేపువైపు ముందడుగా లేనిపోని దుందుడుకా రేగుతున్న ఈ వేగం ఎందుకొరకో

మట్టికి మబ్బుకి ఈ వేళా దూరమెంతంటే లెక్కలే మాయం అయిపోవా

రెంటినీ ఒక్కటి చేసేలా తీరం ఏదంటే దిక్కులే తత్తర పడిపోవా

24. నిద్దరపోతున్న రాతిరినడిగా

చెలియా నీవైపే వస్తున్నా

కంటపడవా ఇకనైనా...ఎక్కడున్నా

నిద్దరపోతున్న రాతిరినడిగా

గూటికి చేరిన గువ్వలనడిగా

చల్లగాలినడిగా ఆ చందమామనడిగా

ప్రియురాలి జాడ చెప్పరేమనీ

అందరినీ ఇలా వెంటపడి అడగాలా

సరదాగా నువ్వే ఎదురైతే సరిపోదా ||చల్లగాలి||

ఓ... అసలే ఒంటరితనం అటుపై నిరీక్షణం

అసలే ఒంటరితనం అటుపై నిరీక్షణం

అరెరే పాపమనీ జాలిగా చూసే జనం..

గోరంత గొడవ జరిగితే కొండంత కోపమా

ననొ్నదిలి నువ్వు ఉండగలవ నిజం చెప్పవమ్మా

||అందరినీ|| ||నిద్దరపోతున్న||

ఓ... నువ్వు నా ప్రాణం అని విన్నవించు ఈ పాటని

నువ్వు నా ప్రాణమని విన్నవించు ఈ పాటని

ఎక్కడో దూరానున్నా చుక్కలే విన్నా గాని..

కదిలించలేద కాస్త కూడ నీ మన స్సుని

మరణాలు దాటి ఒక్కసారి పలకరించవేమే

||అందరినీ|| ||నిద్దరపోతున్న||

25. చెప్పవే చిరుగాలి

చెప్పవే చిరుగాలి చల్లగా ఎద గిల్లి

ఎక్కడే వసంతాల కేళి ఓ..చూపవే నీతో తీసుకెళ్ళి ... 2

ఆశా దీపికలై మెరిసే తారకలు

చూసే దీపికలై విరిసే కోరికలు

మనతో జతై సాగుతుంటే హో..అడుగే అలై పొంగుతుంది

ఓ..ఓ..చుట్టూ ఇంకా రేయున్నా అంతా కాంతే చూస్తున్నా

ఎక్కడ ఎక్కడ ఎక్కడ వేకువ అంటూ

రెక్కలు విప్పుకు ఎగిరే కళ్ళు

దిక్కులు తెంచుకు దూసుకుపోతూ ఉంటే ఆపగలవా షికార్లు

కురిసే సుగంధాల హోళి ఓ..చూపదా వసంతాల కేళి ... 2

చెప్పవే చిరుగాలి చల్లగా ఎద గిల్లి

యమునా తీరాల కథ వినిపించేలా

రాధా మాధవుల జత కనిపించేలా

పాడనీ వెన్నెల్లో ఈ వేళ చెవిలో సన్నాయి రాగంలా

ఓ..ఓ..కలలే నిజమై అందేలా ఊగే ఊహల ఊయ్యాల

లాహిరి లాహిరి లాహిరి తారంగాల

రాతిరి ఏదని ఈదే వేళ

జాజిరి జాజిరి జాజిరి జానపదంలా పొద్దే పలకరించాలి

ఊపిరే ఉల్లాసంగా తుళ్ళి హో..చూపదా వసంతాల కేళి ... 2

చెప్పవే చిరుగాలి చల్లగా ఎద గిల్లి

ఎక్కడే వసంతాల కేళి ఓ..చూపవే నీతో తీసుకెళ్ళి ... 2



26. మనసంతా నువ్వే

చెప్పవే ప్రేమ చెలిమి చిరునామా

ఏవైపు చూసినా ఏమి చేసినా ఎక్కడున్నా ... 2

మనసంతా నువ్వే మనసంతా నువ్వే ... మనసంతా నువ్వే నా మనసంతా నువ్వే

హే హే హే..హే హే హే..హే హే హే..

ఇప్పుడే నువ్విలా వెళ్ళావనే సంగతి

గాలిలో పరిమళం నాకు చెబుతున్నది ... 2

ఎపుడో ఒకనాటి నిన్నని వెతికానని ఎవరు నవ్వనీ

ఇపుడు నిను చూపగలనని ఇదిగో నా నీడ నువ్వనీ

నేస్తమా నీకు తెలిసేదెలా..ఆ..

చెప్పవే ప్రేమ చెలిమి చిరునామా

ఏవైపు చూసినా ఏమి చేసినా ఎక్కడున్నా ... 2

ఆశగా ఉన్నది ఈ రోజే చూడాలని ... గుండెలో ఊసులే నీకు చెప్పాలని ... 2

నీతలపులు చినుకు చినుకు గా దాచిన బరువెంత పెరిగెనో

నిను చేరే వరకు ఎక్కడా కరిగించను కంటి నీరుగా

స్నేహమా నీకు తెలిపేదెలా..

చెప్పవే ప్రేమ చెలిమి చిరునామా

ఏవైపు చూసినా ఏమి చేసినా ఎక్కడున్నా ... 2

మనసంతా నువ్వే మనసంతా నువ్వే

మనసంతా నువ్వే నా మనసంతా నువ్వే

హే హే హే..హే హే హే..హే హే హే..

27. చిలుకా క్షేమమా

చిలుకా క్షేమమా కులుకా కుశలమా (2)

తెలుపుమా... ఆ... ఆ... ఆ... ఆ...

సఖుడా సౌఖ్యమా సరసం సత్యమా

పలుకుమా... ఆ... ఆ... ఆ... ఆ...

నడిచే నాట్యమా నడుము నిదానమా

పరువపు పత్యమా ప్రాయం పదిలమా

నడిపే నేస్తమా నిలకడ నేర్పుమా

తడిమే నేత్రమా నిద్దుర భద్రమా

ప్రియతమా... ఆ... ఆ... ఆ... ఆ...

||చిలుకా||

పిలిచా పాదుషా పరిచా మిసమిస

పెదవుల లాలస పలికే గుసగుస

తిరిగా నీ దిశ అవ్వనా బానిసా

తాగా నీ నిషా నువు నా తొలి ఉషా

ప్రియతమా... ఆ... ఆ... ఆ... ఆ...

||చిలుకా||



28. చుక్కలు తెమ్మన్నా

చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా

చూస్తావా నా మైనా చేస్తానే ఏమైనా ... 2

నిన్నే మెప్పిస్తాను నన్నే అర్పిస్తానువస్తానమ్మా ఎట్టాగైనా

చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా చూస్తావా నా మైనా చేస్తానే ఏమైనా

షోలే ఉందా ఇదిగో ఇందా ఇది జ్వాల కాదా... ఆ ఆ... తెలుగులో తీసారే బాల

ఖైదీ ఉందా ఇదిగో ఇందా ఖైదీ కన్నయ్య కాదే... ఏ ఏ... వీడికి అన్నయ్య వాడే

జగదేకవీరుని కథ ఇది పాత పిక్చరు కదా

అతిలోక సుందరి తల అతికించి ఇస్తా పదా

ఏ మాయ చేసైనా ఒప్పించే తీరాలి

చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా చూస్తావా నా మైనా చేస్తానే ఏమైనా

ఒకటా రెండా పదులా వందా బాకీ ఎగవేయకుండా బదులే తీర్చేది ఉందా

మెదడే ఉందా మతి పోయిందా చాల్లే మీ కాకి గోల వేళా పాళంటు లేదా

ఏమైంది భాగ్యం కథ కదిలిందా లేదా కథ

వ్రతమేదో చేస్తుందట అందాక ఆగాలట

లౌక్యంగా బ్రతకాలి సౌఖ్యాలే పొందాలి

చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా

చూస్తావా నా మైనా చేస్తానే ఏమైనా

నిన్నే మెప్పిస్తాను నన్నే అర్పిస్తాను

వస్తానమ్మా ఎట్టాగైనా

చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా

చూస్తావా నా మైన చేస్తానే ఏమైనా

29. చుట్టు పక్కల చూడరా

చుట్టు పక్కల చూడరా చిన్న వాడా ... చుక్కల్లో చూపు చిక్కుకున్నవాడా ... 2

కళ్ళ ముందు కటిక నిజం ... కానలేని గుడ్డి జపం

సాధించదు ఏ పరమార్ధం ... బ్రతుకును కానీయకు వ్యర్ధం ... 2

చుట్టు పక్కల చూడరా చిన్న వాడా ...చుక్కల్లో చూపు చిక్కుకున్నవాడా

స్వర్గాలను అందుకొనాలని వడిగా గుడి మెట్లెక్కేవు

సాటి మనిషి వేదన చూస్తూ జాలి లేని శిలవైనావు

కరుణను మరిపించేదా చదువు సంస్కారం అంటే

గుండె బండగా మార్చేదా సంప్రదాయమంటే

కరుణను మరిపించేదా చదువు సంస్కారం అంటే

గుండె బండగా మార్చేదా సంప్రదాయమంటే

చుట్టు పక్కల చూడరా చిన్న వాడా ... చుక్కల్లో చూపు చిక్కుకున్నవాడా

నువ్వు తినే ప్రతి ఒక మెతుకు ఈ సంఘం పండించింది

గర్వించే ఈ నీ బ్రతుకు ఈ సమాజమే మలిచింది

రుణం తీర్చు తరుణం వస్తే తప్పించుకు పోతున్నావా

తెప్ప తగలబెట్టేస్తావా ఏరు దాటగానే ... 2

చుట్టు పక్కల చూడరా చిన్న వాడా చుక్కల్లో చూపు చిక్కుకున్నవాడా

కళ్ళ ముందు కటిక నిజం కానలేని గుడ్డి జపం

సాధించదు ఏ పరమార్ధం బ్రతుకును కానీయకు వ్యర్ధం

చుట్టు పక్కల చూడరా చిన్న వాడా

చుక్కల్లో చూపు చిక్కుకున్నవాడా

30. దేవుడు కరుణిస్తాడని

దేవుడు కరుణిస్తాడని వరములు కురిపిస్తాడని
నమ్మలేదు నాకు నీ ప్రేమే దొరికేవరకూ
స్వర్గం ఒకటుంటుందని అంతా అంటుంటే విని
నమ్మలేదు నేను నీ నీడకు చేరే వరకూ
ఒకరికి ఒకరని ముందుగా రాసే ఉన్నదో
మనసున మనసై బంధము వేసే ఉన్నదో
ఏమో ఏమైనా నీతో ఈ పైన కడదాకా సాగనా [దేవుడు కరుణిస్తాడని]
నువ్వు ఉంటేనే ఉంది నా జీవితం ఈ మాట సత్యం
నువ్వు జంటైతే బ్రతుకులో ప్రతి క్షణం సుఖమేగా నిత్యం
పదే పదే నీ పేరే పెదవి పలవరిస్తోంది
ఇదే పాట గుండెల్లో సదా మోగుతోంది
నేనే నీకోసం నువ్వే నా కోసం ఎవరేమి అనుకున్నా [దేవుడు కరుణిస్తాడని]
ప్రేమనే మాటకర్థమే తెలియదు ఇన్నాళ్ళవరకూ
మనసులో ఉన్న అలజడే తెలియదు నిను చేరే వరకూ
ఎటేళ్ళేదో జీవితం నువ్వే లేకపోతే
ఎడారిగా మారేదో నువ్వే రాకపోతే
నువ్వు నీ నవ్వు నాతో లేకుంటే నేనంటూ ఉంటానా [దేవుడు కరుణిస్తాడని]
ఒకరికి ఒకరని ముందుగా రాసే ఉన్నదో
మనసున మనసై బంధము వేసే ఉన్నదో
ఏమో ఏమైనా నీతో ఈ పైన కడదాకా సాగనా
దేవుడు కరుణిస్తాడని వరములు కురిపిస్తాడని
నమ్మలేదు నాకు నీ ప్రేమే దొరికేవరకూ
స్వర్గం ఒకటుంటుందని అంతా అంటుంటే విని
నమ్మలేదు నేను నీ నీడకు చేరే వరకూ
నమ్మలేదు నాకు నీ ప్రేమే దొరికేవరకూ
నమ్మలేదు నేను నీ నీడకు చేరే వరకూ

31. ఈ మనసే సే సే

ఈ మనసే సే సే సే సే సే సే సే

నా మనసే సే సే సే సే సే సే సే

పరుగెడుతోంది నీకేసే వినమంటోంది తన ఊసే

అలలెగసే కలవరమాయే తనలో నిను చూసే

ఈ మనసే సే సే సే సే సే సే సే నా మనసే సే సే సే సే సే సే సే

ఎన్నో కలలను చూసే కన్నే కునుకొదిలేసే

నువ్వే నను వెతికే ఆ తొలివెలుగని తెలిసే (2)

కోరుకున్న తీరాన్నే తాను చేరినా తీరిపోని ఆరాటంతో కలవరించెనా

వెనకనె తిరుగుతు చెలి జత విడువదు దొరికిన వరముతో కుదురుగా నిలువదు

ఏంచేస్తే బావుంటుందో చెప్పని వింత నసే

ఈ మనసే సే సే సే సే సే సే సే నా మనసే సే సే సే సే సే సే సే

నీతో చెలిమిని చేసే నీలో చలువను చూసే

అయినా ఇంకా ఏదో అడిగే అత్యాశే (2)

వెల్లువంటి నీ స్నేహం నన్ను అల్లినా వెన్నెలంటి నీ నవ్వుల్లో చెమ్మగిల్లినా

తహతహ తరగదు అలజడి అణగదు తన సొద ఇది అని తలపును తెలుపదు

ఏమిస్తే శాంతిస్తుందో తెలుసా ఏ వరసే

ఈ మనసే సే సే సే సే సే సే సే నా మనసే సే సే సే సే సే సే సే

పరుగెడుతోంది నీకే వినమంటోంది తన ఊసే

అలలెగసే కలవరమాయే తనలో నిను చూసే

ఈ మనసే సే సే సే సే సే సే సే

నా మనసే సే సే సే సే సే సే సే



32. ఏ నావదే తీరమో

ఏ..ఏ...ఏహే...ఓ....ఓ...ఓ...ఓ....

ఓ...ఓ...ఓ...ఓ...ఓ...

ఏ నావదే తీరమో... ఏ నేస్తమే జన్మవరమో ... 2

కలగానో...ఓ..ఓ... కథగానో.... ఓ.. ఓ..

మిగిలేది నీవే... ఈ జన్మలో... ఓ...

ఏ నావదే తీరమో... ఏ నేస్తమే జన్మవరమో

నాలోని నీవే నేనైనాను.... నీలోని నేనే నీవైనావు ... 2

విన్నావా ఈ వింతను.... అన్నారా ఎవరైనను ... 2

నీకు నాకే చెల్లిందను... ఉ.. ఉ...

ఏ నావదే తీరమో... ఏ నేస్తమే జన్మవరమో

ఆకాశమల్లె నీవున్నావు.... నీ నీలి రంగై నేనున్నాను

ఆకాశమల్లె నీవున్నావు.... నీ నీలి రంగై నేనున్నాను

కలిసేది ఊహేనను.... ఊహల్లో కలిసామను...

కలిసేది ఊహేనను.... ఊహల్లో కలిసామను...

నీవు... నేనే... సాక్షాలను...

ఏ నావదే తీరమో.... ఏ నేస్తమే జన్మవరమో

కలగానో... ఓ... కథగానో.... ఓ...

మిగిలేది నీవే ఈ జన్మలో...

ఏ నావదే తీరమో... ఏ నేస్తమే జన్మవరమో

ఏ నావదే తీరమో... ఏ నేస్తమే జన్మవరమో

33. ఏదో ఒకరాగం

ఏదో ఒకరాగం పిలిచిందీవేళా

ఎదలో నిదురించే కథలెన్నో కదిలేలా ... 2

నా చూపుల దారులలో చిరుదీపం వెలిగేలా

నా ఊపిరి తీగలలో అనురాం పలికేలా

జ్ఞాపకాలె మైమరపూ జ్ఞాపకాలె మేల్కొలుపూ

జ్ఞాపకాలే నిట్టూర్పూ జ్ఞాపకలే ఓదార్పూ [ఏదో ఒకరాగం]

వీచే గాలులలో నీ ఊసులు జ్ఞాపకమే

పూచే పువ్వులలో నీ నవ్వులు జ్ఞాపకమే

తూరుపు కాంతుల ప్రతికిరణం నీ కుంకుమ జ్ఞాపకమే

తులసి మొక్కలో నీ సిరులు జ్ఞాపకం

చిలక మొక్కలా నీ అలక జ్ఞాపకం [ఏదో ఒకరాగం]

మెరిసే చూపులలో నీ చూపులు జ్ఞాపకమే

ఎగసే ప్రతి అలలో నీ ఆశలు జ్ఞాపకమే

కోవెలలోనీ దీపంలా నీ రూపం జ్ఞాపకమే

పెదవిపైన నీ పేరే చిలిపి జ్ఞాపకం

మరపు రాని నీ ప్రేమే మధుర జ్ఞాపకం [ఏదో ఒకరాగం]

నా చూపుల దారులలో చిరుదీపం వెలిగేలా

నా ఊపిరి తీగలలో అనురాగం పలికేలా

జ్ఞాపకాలే మైమరపూ జ్ఞాపకాలే మేల్కొలుపూ

జ్ఞాపకాలే నిట్టూర్పూ జ్ఞాపకలే ఓదార్పూ

ఏదో ఒకరాగం పిలిచిందీవెళా

ఎదలో నిదురించే కథలేన్నో కదిలేలా

34. ఏదో ప్రియరాగం

ఏదో ప్రియరాగం వింటున్నా చిరునవ్వుల్లో ప్రేమా ఆ సందడి నీదేనా

ఏదో నవ నాట్యం చూస్తున్నా సిరుమువ్వల్లో ప్రేమా ఆ సవ్వడి నీదేనా

ఇట్టాగే కలకాలం చూడాలనుకుంటున్నా

ఇటుపైన ఈ స్వప్నం కరిగించకు ఏమైనా ... ప్రేమా ఓ ప్రేమా చిరకాలం నావెంటే

నువ్వంటే నిజమేగా స్వప్నం ... నువ్వుంటే ప్రతి మాట సత్యం

నువ్వుంటే మనసంతా ఏదో తియ్యని సంగీతం

నువు ంటే ప్రతి అడుగు అందం ... నువ్వుంటే ప్రతి క్షణము స్వర్గం

నువ్వుంటే ఇక జీవితమంతా ఏదో సంతోషం

ఓ..పాట పాడదా మౌనం పురివిప్పి ఆడదా ప్రాణం

అడవినైనా పూదోట చేయదా ప్రేమబాటలో పయనం

దారిచూపదా శూన్యం అరచేత వాలదా స్వర్గం

ఎల్లదాటి పరవళ్ళు తొక్కదా వెల్లువైన ఆందం

ప్రేమా నీ సావాసం నా శ్వాసకు సంగీతం

ప్రేమా నీ సాన్నిధ్యం నా ఊహల సామ్రాజ్యం ... ప్రేమా ఓ.. ప్రేమా గుండెల్లో కలకాలం

నువ్వుంటే ప్రతి ఆశ సాంతం ... నువ్వుంటే చిరుగాలే గంధం

నువ్వుంటే ఎండైనా కాదా చల్లని సాయంత్రం ... నువ్వుంటే ప్రతి మాటా వేదం

నువ్వుంటే ప్రతి పలుకు రాగం ... నువ్వుంటే చిరునవ్వులతోనే నిండెను ఈ లోకం

ఉన్నచోట ఉన్నానా ఆకాశమందుకున్నానా

చెలియలోని ఈ కొత్త సంబరమ్ నాకు రెక్క తొడిగేనా

మునిగి తేలుతున్నానా ఈ ముచ్చటైన మురిపాన

ఆమెలోని ఆనంద సాగరం నన్ను ముంచు సమయాన

హరివిల్లే నన్నల్లే ఈ రంగులు నీవల్లే

సిరిమల్లెల వాగల్లే ఈ వెన్నెల నీ వల్లే ... ప్రేమా ఓ.. ప్రేమా ఇది శాశ్వతమనుకోనా

నువ్వుంటే దిగులంటూ రాదే ... నువ్వుంటే వెలుగంటు పోదే

నువ్వుంటే మరి మాటలు కూడా పాటైపోతాయే

నువ్వుంటే ఎదురంటూ లేదే ... నువ్వుంటే అలుపంటూ రాదే

నువ్వుంటే ఏ కష్టాలైనా ఎంతో ఇష్టాలే



35. ఈ వేళలో నీవు

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో..

అనుకుంటు ఉంటాను.. ప్రతి నిముషము నేను..

నా గుండె ఏ నాడో చేజారి పోయింది..

నీ నీడగా మారి..నా వైపు రానుంది..

దూరాన ఉంటూనే.. ఏం మాయ చేసావో..

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో..

అనుకుంటు ఉంటాను.. ప్రతి నిముషము నేను..

నడిరేయిలో నీవు నిదురైనా రానీవు

గడిచేదెలా కాలము..గడిచేదెలా కాలం

పగలైనా కాసేపు పని చేసుకోనీవు..

నీ మీదనే ధ్యానము..నీ మీదనే ధ్యానము

ఏ వైపు చూస్తున్నా.. నీ రూపే తోచింది..

నువుకాక వేరేదీ కనిపించనంటోంది

ఈ ఇంద్రజాలాన్ని నీవేన చేసింది!

నీ పేరులో ఏదో ప్రియమైన కైపుంది

నీ మాట వింటునే.. ఏం తోచనీకుంది

నీ మీద ఆశేదో..నను నిలవనీకుంది..

మతిపోయి నేనుంటే..నువు నవ్వుకుంటావు

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో..

అనుకుంటు ఉంటాను.. ప్రతి నిముషము నేను..

ఈ వేళలో నీవు.. ఏం చేస్తు ఉంటావో..

హు..హు..హూ..హు..హు..హూ

36. ఎక్కడ ఎక్కడ ఉందో తారకా

ఎక్కడ ఎక్కడ ఉందో తారకా ... నాలో ఉక్కిరి బిక్కిరి ఊహలు రేపే గోపికా

తుంటరి తుంటరి తుంటరి చూపులు చాలికా ... ఓహో అల్లరి అల్లరి అల్లరి ఆశలు రేపకా

నా కోసమే తళుక్కన్నదో నా పేరునే పిలుస్తున్నదో

పూవానగా కురుస్తున్నదీ ... నా చూపులో మెరుస్తున్నదీ

ఏ వూరే అందమా ఆచూకీ అందుమా ... కవ్వించే చంద్రమా దోబుచీ చాలమ్మా [ఎక్కడ ఎక్కడ]

కులుకులో ఆ మెలికలూ మేఘాలలో మెరుపులూ

పలుకులూ ఆ పెదవులూ మన తెలుగు రాచిలకలూ

పదునులూ ఆ చూపులూ చురుకైన సురకత్తులూ

పరుగులూ ఆ అడుగులూ గోదారిలో వరదలూ

నా గుండెలో అదో మాదిరి నింపేయకే సుధామాధురీ

నా కళ్ళలో కలల పందిరీ అల్లేయకోయి మహాపోకిరీ

మబ్బుల్లో దాగుందీ తనవైపే లాగిందీ ... సిగ్గల్లే తాకిందీ బుగ్గల్లో పాకిందీ [ఎక్కడ ఎక్కడ]

ఎవ్వరూ నన్నడగరే అతగాడి రూపేంటనీ

అడిగితే చూపించనా నిలువెత్తు చిరునవ్వునీ

మెరుపుని తొలిచినుకునీ కలగలిపి చూడాలనీ

ఎవరికీ అనిపించినా చూడొచ్చు నా చెలియనీ

ఎన్నాళ్ళిలా తనోస్తాడనీ చూడాలటా ప్రతీ దారినీ

ఏ తోటలో తనుందోననీ ఎటు పంపనూ నా మనసునీ

ఏనాడూ ఇంతిదిగా కంగారే ఎరుగనుగా

అవునన్నా కాదన్నా గుండెలకూ కుదురుందా

తుంటరి తుంటరి తుంటరి చూపులు చాలికా

ఓహో అల్లరి అల్లరి అల్లరి ఆశలు రేపకా

ఎక్కడ ఎక్కడ ఉందో తారకా ...నాలో ఉక్కిరి బిక్కిరి ఊహలు రేపే గోపికా

పూవానగా కురుస్తున్నదీ ... నా చూపులో మెరుస్తున్నదీ

నా కోసమే తళుక్కన్నదో నా పేరునే పిలుస్తున్నదో

కవ్వించే చంద్రమా దోబుచీ చాలమ్మా ...ఏ వూరే అందమా ఆచూకీ అందుమా

అక్కడ అక్కడ అక్కడ ఉందా తారకా

అదిగో తెల్లని మబ్బుల మధ్యన దాగీ దాగక

37. ఎక్కడ ఉన్నా పక్కన నువ్వే

ఎక్కడ ఉన్నా పక్కన నువ్వే ఉన్నట్టుంటుంది.. చెలీ ఇదేం అల్లరీ

నా నీడైనా అచ్చం నీలా కనిపిస్తూ ఉంది.. అరే ఇదేం గారడీ

నేను కూడా నువ్వయానా.. పేరు కైనా నేను లేనా

దీని పేరేనా ప్రేమ అనే ప్రియ భావనా

ఓ దీని పేరేనా ప్రేమ అనే ప్రియ భావనా ||ఎక్కడ ఉన్నా||

నిద్దుర తుంచే మల్లెల గాలి వద్దకు వచ్చి తానెవరింది.. నువ్వే కదా చెప్పు ఆ పరిమళం

వెన్నెల కన్నా చల్లగ ఉన్న చిరునవ్వేదో తాకుతు ఉంది.. నీదే కదా చెప్పు ఆ సంబరం

కనుల ఎదుట నువు లేకున్నా మనసు నమ్మదే చెబుతున్నా

ఎవరు ఎవరితో ఏమన్నా నువ్వుపిలిచినట్టనుకున్న

ఇది హాయో ఇది మాయో నీకైనా తెలుసునా

ఏమిటవుతుందో ఇలా నా ఎద మాటునా..

ఓ దీని పేరేనా ప్రేమ అనే ప్రియ భావనా ||ఎక్కడ ఉన్నా||

కొండల నుంచి కిందికి దూకే తుంటరి వాగు నాతో అంది..

నువ్వూ అలా వస్తూ ఉంటావనీ

గుండెల నుంచి గుప్పున ఎగసే ఊపిరి నీకో కబురంపింది.. చెలీ నీకై చూస్తు ఉంటాననీ

మనసు మునుపు ఎపుడూ ఇంతా ఉలికి ఉలికి పడలేదు కదా

మనకు తెలియనిది ఈ వింతా ఎవరి చలవ ఈ గిలిగింత

నాలాగే నీక్కూడా అనిపిస్తూ ఉన్నదా

ఏమి చేస్తున్నా పరాకే అడుగడుగునా..

ఓ దీని పేరేనా ప్రేమ అనే ప్రియ భావనా

||నా నీడైనా||

38. ఏం జరుగుతోంది

ఏం జరుగుతోంది ఏం జరుగుతోంది నా మనసుకివాళ

ఏం వెతుకుతుంది ఏం వెతుకుతుంది నా వయసు ఈ వేళ

హే నీ ఎదుట నిలిచే వరకు ఆపదట తరిమే పరుగు

ఏం పనట తమతో తనకు తెలుసా

నీ వెనుక తిరిగే కనులు చూడవట వేరే కలలు

ఏం మాయ చేశావసలు సొగసా [ఏం జరుగుతోంది]

పరాకులో పడిపోతుంటే కన్నె వయసు బంగారు

అరె అరె అంటూ వచ్చి తోడు నిలబడు ... పొత్తిళ్లలో పసిపాపల్లే పాతికేళ్ల మగ ఈడు

ఎక్కెక్కి ఏం కావాలందో అడుగు అమ్మడూ

ఆకాశమే ఆపలేని చినుకు మాదిరి ... నీ కోసమే దూకుతోంది చిలిపి లాహిరి

ఆవేశమే ఓపలేని వేడి ఊపిరి

నీతో సావాసమే కోరుతోంది ఆదుకో మరి [ఏం జరుగుతోంది]

ఉండుండిలా ఉబికొస్తుందేం కమ్మనైన కన్నీ

తీయనైన గుబులిది అంటే నమ్మేదెవ్వరు

మధురమైన కబురందిందే కలత పడకు బంగారు ..పెదవితోటి చెక్కిలి నిమిరే చెలిమి హాజరు

గంగలాగ పొంగి రానా ప్రేమ సంద్రమా ... నీలో కరిగి అంతమవనా ప్రాణ బందమా

అంతులేని దాహమవనా ప్రియ ప్రవాహమా

నీతో కలిసి పూర్తి అవనా మొదటి స్నేహమా [ఏం జరుగుతోంది]

హే నీ ఎదుట నిలిచే వరకు ఆపదట తరిమే పరుగు

ఏం మాయ చేశావసలు సొగసా

ఏం జరుగుతోంది ఏం జరుగుతోంది నా మనసుకివాళ

ఏయ్ ఏయ్ ఏయ్

ఏం వెతుకుతుంది ఏం వెతుకుతుంది నా వయసు ఈ వేళ

39. ఏమో అవునేమో

ఏమో అవునేమో నిజమేమో

నాలో మైమరపే బుజువేమో

ఏం చేసిందో ఆ చిన్నది

ప్రేమించేసానంటీ మది

తన పేరైనా అడగాలన్నా ఎదరుంటేనా

చెప్పమ్మా వెన్నెలమ్మా ఎవ్వరే ఆ జాబిలి (2) ||ఏమో||

ఒక్కటే జ్ఞాపకం ఆమెతో పరిచయం ... మబ్బులో మెరుపులా తగలటం

అక్కడే ఆ క్షణం మొదలు ఈ లక్షణం ... నిద్రలో నడకలా సాగటం

ఆ మెరుపు కంట పడకుంటే ... తన జంట కలసి నడవందే

ఈ మరపు వదలనంటుందే ఇంకెలా

చెప్పమ్మా ఓ పావురమా ఆమెతో ఈ సంగతి ||ఏమో||

ఆమెనే వెతకటం అందుకే బతకటం ... కొత్తగా ఉన్నదే అనుభవం

ప్రేమనే పిలవటం ప్రేమనే తెలపటం ... బొత్తిగా నేర్పదీ సతమతం

తన కంటిచూపులో మౌనం

చదివేదెలాగ నా హృదయం

తన గుండె గూటిలో నే వాలేదెలా

చెప్పమ్మా కలవరమా ఆమెతోనే అలజడి

||ఏమో||

40. ఎంతవరకు ఎందుకొరకు

ఎంతవరకు ఎందుకొరకు ఇంత పరుగు అని అడక్కు
గమనమే నీ గమ్యమైతే బాటలోనే బ్రతుకు దొరుకు
ప్రశ్న లోనే బదులు ఉంది గుర్తుపట్టే గుండెనడుగు
ప్రపంచం నీలో ఉన్నదని చెప్పేదాక ఆ నిజం తెలుసుకోవా
తెలిస్తే ప్రతీ చోట నిన్ను నువ్వే కలుసుకొని పలుకరించుకోవా
ఎంతవరకు ఎందుకొరకు ఇంత పరుగు అని అడక్కు
గమనమే నీ గమ్యమైతే బాటలోనే బ్రతుకు దొరుకు
ప్రశ్న లోనే బదులు ఉంది గుర్తుపట్టే గుండెనడుగు
కనపడేవెన్నెన్ని కెరటాలు కలగలిపి సముద్రమంటారు అడగరే ఒక్కొక్క అల పేరు
మనకిలా ఎదురైన ప్రతివారు మనిషనే సంద్రాన కెరటాలు
పలకరే మనిషి అంటే ఎవరూ
సరిగాచూస్తున్నదా నీ మది మదిలో నువ్వే కదా ఉన్నది
చుట్టూ అద్దాలలో విడి విడి రూపాలు నువ్వు కాదంటున్నది
నీ ఊపిరిలో లేదా గాలి వెలుతురు నీ చుపుల్లో లేదా
మన్ను మిన్ను నీరు అన్నీ కలిపితే నువ్వే కాదా కాదా
ప్రపంచం నీలో ఉన్నదని చెప్పేదాక ఆ నిజం తెలుసుకోవా
తెలిస్తే ప్రతీ చోట నిన్ను నువ్వే కలుసుకొని పలుకరించుకోవా
మనసులో నీవైన భావాలే బయట కనిపిస్తాయి దృశ్యాలై నీడలు నిజాల సాక్షాలే
శత్రువులు నీలోని లోపాలే స్నేహితులు నీకున్న ఇష్టాలే ఋతువులు నీ భావ చిత్రాలే
ఎదురైన మందహాసం నీలోని చెలిమి కోసం
మోసం రోషం ద్వేషం నీ మకిలి మతికి భాష్యం
పుటక చావు రెండే రెండు నీకవి సొంతం కావు పోనీ
జీవితకాలం నీదే నేస్తం రంగులు ఏం వేస్తావో కానీ
తారరరరే తారరరరే తారరరరే తారరరరే
తారరరరే తారరరరే తారరేరా రారరరరే
తారరరరే తారరరరే తారరేరా రారరరరే

41. ఎవరైనా ఎపుడైనా

ఎవరైనా ఎపుడైనా

సరిగా గమనించారా

చలి చెర అసలెప్పుడు వదిలిందో

అణువణువు మురిసేలా

చిగురాశలు మెరిసేలా

తొలి శకునం ఎప్పుడు ఎదురైందో

చూస్తూనే ఎక్కడి నుంచో

చైత్రం కదిలొస్తుంది

పాగమంచు పోపోమ్మంటూ తరిమేస్తుంది

నేలంతా రంగులు తొడిగి

సరికొత్తగా తోస్తుంది

తనరూపం తానే చూసి పులకిస్తుంది

ఋతువెప్పుడు మారిందో

బ్రతుకెప్పుడు విరిసిందో

మనసెప్పుడు వలపుల వనమయ్యిందో

ఓ.... ఓ... ఓ...

ఎవరైనా ఎపుడైనా

సరిగాగమనించారా

చలిచెర అసలెప్పుడు వదిలిందో

అణువణువు మురిసేలా

చిగురాశలు మెరిసేలా

తొలి శకునం ఎప్పుడు ఎదురైందో

42. ఎవరు రాయగలరు

ఎవరు రాయగలరు అమ్మా అను మాట కన్న కమ్మని కావ్యం

ఎవరు పాడగలరు అమ్మా అనురాగం కన్న తియ్యని రాగం

అమ్మేగా... అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్న భాషకి

అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే పాటకి [ఎవరు రాయగలరు]

అవతారమూర్తి అయినా అణువంతే పుడతాడు అమ్మపేగు పంచుకునే అంతవాడు అవుతాడు ... 2

అమ్మేగా... అమ్మేగా చిరునామా ఎంతటి ఘనచరితకి

అమ్మేగా కనగలదు అంత గొప్ప అమ్మని [ఎవరు రాయగలరు]

శ్రీరామరక్ష అంటూ.. నీళ్ళుపోసి పెంచింది ధీర్ఘాయురస్తు అంటూ.. నిత్యం దీవించింది ... 2

నూరేళ్ళు ....నూరేళ్ళు ఎదిగి బ్రతుకు అమ్మ చేతి నీళ్ళతో

నడక నేర్చుకుంది బ్రతుకు అమ్మచేతి వేళ్ళతో ... [ఎవరు రాయగలరు]

అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్న భాషకి

అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే పాటకి .. [ఎవరు రాయగలరు]

ఆలైన బిడ్డలైన ఒకరు పాతే ఇంకొకరు...

అమ్మా పదవి ఖాలీ అయినా అమ్మా అవరు ఇంకెవరు

ఆలైన బిడ్డలైన ఒకరు పాతే ఇంకొకరు

అమ్మ పదవి ఖాళీ అయినా అమ్మ అవరు ఇంకెవరు

అమ్మంటే ...అమ్మంటే విరమించని వట్టి వెట్టి చాకిరీ

అమ్మంటే రాజీనామా ఎరగనీ.. నౌకరి

ఎవరు రాయగలరు అమ్మా అను మాట కన్న కమ్మని కావ్యం

ఎవరు పాడగలరు అమ్మా అనురాగంలా తియ్యని రాగం

43. ఘల్లు ఘల్లు మని

ఘల్లు ఘల్లు మని సిరి మువ్వల్లే చినుకే చేరగా

ఝల్లు ఝల్లు మని పులకింతల్లో పుడమే పాడగా ... 2

హరి విల్లు ఎత్తి కరిమబ్బు వాన బాణాలే వేయనీ

నిలువెల్ల మంచు పడగళ్ళు తాకి కడగళ్ళే తీరనీ

జడివాన జాడతో ఈ వేళ జన జీవితాలు చిగురించేలా

రాళ్ళ సీమలో ఈ వేళ రతనాల ధారలే కురిసేలా... 2 [ఘల్లు ఘల్లు మని]

రాకాసులు ఇక లేరని ఆకాశానికి చెప్పనీ ఈ రక్తాక్షర లేఖని ఇపుడే పంపనీ

అన్నెం పున్నెం ఎరగని మా సీమకి రారమ్మని ఆహ్వానం అందించనీ మెరిసే చూపునీ

తొలిగింది ముప్పు అది నీలి మబ్బు మనసారా నవ్వనీ

చిరుజల్లులు మునుపు మన ముంగిలంతా ముత్యాలే చల్లనీ

ఆ శ్వాస గంధమై నేలంతా సంక్రాంతి గీతమే పాడేలా

శాంతి మంత్రమై గాలంతా దిశలన్నీ అల్లనీ ఈ వేళ

జడివాన జాడతో ఈ వేళ జన జీవితాలు చిగురించేలా రాళ్ళ సీమలో ఈ వేళ రతనాల ధారలే కురిసేలా

భువిపై ఇంద్రుడు పిలిచెరా వరుణా వరదై పలకరా ఆకాశాన్నే ఇల దించరా కురిసే వానగా

మారని యాతన తీర్చగా మాతల రాతలు మార్చగా ఈ జలయజ్ఞము సాక్షిగా తలనే వంచరా

మహారాజు కాలి సమిదల్లె మారి నిలువెల్లా వెలిగెరా భోగాన్ని విడిచీ త్యాగాన్ని వలచి తాపసిగా నిలిచెరా

జనక్షేమమే తన సంకల్పంగా తన ఊపిరే హోమజ్వాలంగా

స్వర్గాన్నే శాసించెనురా అమృతములు ఆహ్వానించెనురా

జడివాన జాడతో ఈ వేళ జన జీవితాలు చిగురించేలా

రాళ్ళ సీమలో ఈ వేళ రతనాల ధారలే కురిసేలా [ఘల్లు ఘల్లు మని]

హరి విల్లు ఎత్తి కరిమబ్బు వాన బాణాలే వేయనీ

నిలువెల్ల మంచు పడగళ్ళు తాకి కడగళ్ళే తీరనీ

జడివాన జాడతో ఈ వేళ జన జీవితాలు చిగురించేలా

రాళ్ళ సీమలో ఈ వేళ రతనాల ధారలే కురిసేలా

44. గుండెల్లో ఏవుందో

అ: గుండెల్లో ఏవుందో ...కళ్లల్లో తెలుస్తుంది

ఆ: పెదవుల్లో ఈ మౌనం...నీ పేరే పిలుస్తోంది

అ: నిలవదు కద హృదయం.....నువు ఎదురుగ నిలబడితే

ఆ: కదలదు కద సమయం...నీ అలికిడి వినకుంటే

అ: కలవరమో....తొలివరమో...తెలియని తరుణమిదీ... ||గుండెల్లో||

మనసా(౩)...మనసా(౩)... మనసా(౩)...ఓ మనసా....

అ: పువ్వులో లేనిదీ...నీ నవ్వులో ఉన్నదీ

ఆ: నువ్వు ఇప్పుడన్నదీ_నేనప్పుడూ విననిదీ

అ: నిన్నలా చూసి పైనుంచీ_ వెన్నెలే చిన్నబోతోంది

ఆ: కన్నులే దాటి కలలన్నీ_ ఎదురుగా వచ్చినట్టుందీ

అ: ఏమో...ఇదంతా...నిజంగా కలలాగే ఉంది ||గుండెల్లో||

ఆ: ఎందుకో తెలియనీ...కంగారు పుడుతున్నదీ

అ: ఎక్కడా జరగనీ_వింతేమి కాదే ఇదీ

పరుగు తడబాటు పడుతోంది

అ: పరిణయం దాక నడిపించే

పరిచయం తోడు కోరింది

ఆ; దూరం...తలొంచే...ముహూర్తం ఇంకెపుడొస్తుంది .... ||గుండెల్లో||



45. ఇన్నాళ్ళగ్గుర్తొచ్చానా వానా

అ: సినుకు రవ్వలో సినుకురవ్వలో

సిన్నదాని సంబరాల సిలిపి నవ్వులో

పంచవన్నే చిలకలల్లే వజ్జరాల తునకలల్లే

వయసు మీద వాలుతున్న వాన గువ్వలో ||సినుకు||

ఆ: ఇన్నాళ్ళగ్గుర్తొచ్చానా వానా ఎన్నాళ్ళన్దాక్కుంటావే పైనా

చుట్టంలా వస్తావే చూసెళ్ళి పోతావే అచ్చంగా నాతోనే నిత్యం ఉంటానంటే

చెయ్యార చేరదీసుకోనా

నువ్వొస్తానంటే నే ఒద్దంటానా ||2|| ఇనాళ్ళ||

ముగ్గులోలికే ముక్కు పుడకై ఉండిపోవే ముత్యపు చినుకా...

చెవులకు చక్కా జూకాలాగా చేరుకోవే జిలుగుల చుక్కా

చేతికి రవ్వల గాజుల్లాగా కాలికి మువ్వల పట్టీలాగా

మెళ్ళో పచ్చల పతాకంలాగా నగలకు నిగనిగ

నగలను తొడొగేలా ||నువ్వొస్తానంటే||

ఆ: చిన్ననాటి తాయిలంలా నిన్ను నాలో దాచుకోనా

కన్నెయేటి సోయగంలా నన్ను నీలో పోల్చుకోనా

పెదవుల పాడే కిలకిలలోనా

పదములు ఆడే కధకళిలోనా

కనులను తడిపే కలతలలోనా

నా అణువణువున నువు కనిపించేలా.....||నువ్వొస్తానంటే||

46. ఇటు ఇటు ఇటు అని

పల్లవి : ఇటు ఇటు ఇటు అని చిటికెలు ఎవ్వరివో ఏమో

అటు అటు అటు అని నడకలు ఎక్కడికో ఏమో"

సడేలేని అలజడి ఏదో ఎలా మదికి వినిపించిందో

స్వరం లేని ఏ రాగంతో చెలిమికెలా స్వాగతమందో

ఇలాంటివేం తెలియక ముందే

మనం అనే కథానిక మొదలైందో ... 2

ఒక్కొక్క రోజుని ఒక్కొక్క ఘడియగ కుదించ వీలవకా

చిరాకు పడేట్టు పరారయ్యిందో సమయం క నపడక

ప్రపంచమంతా పరాభవంతో తలొంచి వెళిపోదా

తనోటి ఉందని మనం ఎలాగ గమనించం గనక

కలగంటున్నా మెలకువలో ఉన్నాం కదా

మనదరికెవరు వస్తారు కదిలించగా

ఉషస్సెలా ఉదయిస్తుందో నిశిథెలా ఎటు పోతుందో

నిదర ఎపుడు నిదరౌతుందో మొదలు ఎపుడు మొదలౌతుందో

" పమగరిసారీ ససససారీ నిగాగారీ గదమదా (2)

పెదాల మీదుగా అదేమి గలగల పదాల మాదిరిగ

సుధల్ని చిలికిన సుమాల చినుకుల అనేంత మాధురిగ

ఇలాంటి వేళకు ఇలాంటి ఊసులు ప్రపంచ భాష కదా

ఫలాన అర్థం అనేది తెలిపే నిఘంటువుండదుగా

కాబోతున్న కళ్యాణ మంత్రాలుగా

వినబోతున్న సన్నాయి మేళాలుగా

47. జాబిలమ్మ నీకు అంత కోపమా

జాబిలమ్మ నీకు అంత కోపమా జాజిపూల మీద జాలి చూపుమా

జాబిలమ్మ నీకు అంత కోపమా జాజిపూల మీద జాలి చూపుమా

నీ వెండి వెన్నల్లే ఎండల్లె మండితే అల్లాడిపోదా రేయి ఆపుమా

జాబిలమ్మ నీకు అంత కోపమా

చిగురు పెదవి పైన చిరు నవ్వై చేరాలనుకున్నా

చెలియ మనసులోన సిరి మువ్వై ఆడాలనుకున్నా

ఉన్నమాట చెప్పలేని గుండెలో విన్నపాలు వినపడలేదా

హారతిచ్చి స్వాగతించు కల్లలో ప్రేమ కాంతి కనపడలేదా

మరి అంత దూరమా కలలు కన్నా తీరమా

జాబిలమ్మ నీకు అంత కోపమా జాజిపూల మీద జాలి చూపుమా

మనసు చూడవమ్మ కొలువుందో లేదో నీ బొమ్మా

మనవి ఆలకించి మనసిస్తే చాలే చిలకమ్మా

ప్రాణమున్న పాలరాతి శిల్పమా ప్రేమ నీడ చేరుకోని పంతమా

తోడు కోరి దగ్గరైతే దోశమా తియ్యనైన స్నేహం అంటె ద్వేశమా

ఒక్కసారి నవ్వుమా నమ్ముకున్నా నేస్తమా

జాబిలమ్మ నీకు అంత కోపమా జాజిపూల మీద జాలి చూపుమా

జాబిలమ్మ నీకు అంత కోపమా జాజిపూల మీద జాలి చూపుమా

నీ వెండి వెన్నల్లే ఎండల్లె మండితే అల్లాడిపోదా రేయి ఆపుమా

జాబిలమ్మ నీకు అంత కోపమా జాజిపూల మీద జాలి చూపుమా

48. జగమంత కుటుంబం నాది

జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది ... 2

సంసార సాగరం నాదే సన్యాసం శూన్యం నావే

జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది

కవినై కవితనై భార్యనై భర్తనై ... 2

మల్లెల దారిలో మంచు ఎడారిలో ... 2

పన్నీటి జయగీతాలో కన్నీటి జలపాతాల

నాతో నేను సంగమిస్తూ నాతో నేనే భ్రమిస్తూ

ఒంటరినై అనవరతం కంటున్నాను నిరంతరం

కలల్ని కధల్ని మాటల్ని పాటల్ని రంగుల్ని రంగవల్లులనీ కావ్య కన్యల్ని ఆడ పిల్లలని

జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది

మింటికి కంటిని నేనై కంటను మంటను నేనై

మంటల మాటున వెన్నెల నేనై వెన్నెల కూతల మంటను నేనై

రవినై శశినై దివమై నిసినై

నాతో నేను సహగమిస్తూ నాతో నేనే రమిస్తూ

ఒంటరినై ప్రతినిమిషం కంటున్నాను నిరంతరం

కిరణాల్ని కిరణాల హరిణాల్ని హరిణాల చరణాల్ని చరణాల

చలనాన కనరాని గమ్యాల కాలాన్ని ఇంద్ర జాలాన్ని

జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది ... 2

గాలి పల్లకిలోన తరలి నాపాట పాప ఊరేగి వెడలె

గొంతు వాకిలిని మూసి మరలి తను మూగబోయి నా గుండె మిగిలె

నా హృదయమే నా లోగిలి

నా హృదయమే నా పాటకి తల్లి

నా హృదయమే నాకు ఆలి

నా హృదయములో ఇది సినీ వాలి

జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది ... 2

49. జాముురాతిరి జాబిలమ్మ

జాముురాతిరి జాబిలమ్మ జోల పాడనా ఇలా

జోరు గాలిలో జాజికొమ్మ జారనీయకే కల

వయ్యారి వాలు కళ్ళలోన వరాల వెండి పూల వాన స్వరాల ఊయలూగువేళ

జాముురాతిరి జాబిలమ్మ జోల పాడనా ఇలా

కుహు కుహు సరాగాలే శృతులుగా కుశలమా అని స్నేహం పిలవగా

కిల కిల సమీపించే సడులతో ప్రతి పాద పదాలేవో పలుకగా

కునుకు రాక బుట్టబొమ్మ గుబులుగుందని

వనము లేచి వద్దకొచ్చి నిద్ర పుచ్చని

జాముురాతిరి జాబిలమ్మ జోల పాడనా ఇలా

మనసులో భయాలన్నీ మరిచిపో మగతలో మరో లోకం తెరుచుకో

కలలతో ఉషాతీరం వెతుకుతూ నిదరతో నిషారానే నడిచిపో

చిటికలోన చిక్కబడ్డ కటిక చీకటి

కరిగిపోక తప్పదమ్మ ఉదయకాంతికి

జాముురాతిరి జాబిలమ్మ జోల పాడనా ఇలా

జోరు గాలిలో జాజికొమ్మ జారనీయకే కల

వయ్యారి వాలు కళ్ళలోన

మ్మ్..మ్మ్..హాహా

స్వరాల ఊయలూగువేళ

హాహా హాహా హా తాన నాన మ్మ్ మ్మ్ హహా

తాన తననా తాని నన మ్మ్ మ్మ్ హాహా..

50. కలయా నిజమా

కలయా నిజమా తొలిరేయి హాయి మహిమ (2)

అలవాటు లేని సుఖమా ఇక నిన్ను ఆపతరమా

అణిగున్న ఆడతనమా ఇకనైన మేలుకొనుమా

"కలయా"

లేనిపోని ఏ కూనిరాగమో లేచి రా అంటున్నది

ఊరుకోని ఏ వెర్రి కోరికే తీర్చవా అంటున్నది

కోకముళ్ల కూపీ తీసే కైపు చూపు కొరుకున్నది

కుర్రకళ్లు చీరగళ్లలో దారే లేక తిరుగుతున్నవి

ముంచే మైకమే మురిపించే మొహమో

"కలయా"

చేయి వేయనా సేవ చెయ్యనా ఓయ్‌అనే వయ్యారమా

పాలముంచిన నీటముంచిన నీ దయే శృంగారమా

ఆగలేని ఆకలేవిటో పైకి పైకి దూకుతున్నవి

కాలు నేల నిలవకున్నది ఆకాశాన తేలుతున్నది

అంతా మాయగా అనిపించే కాలము

"కలయా"

51. కళ్లల్లోకి కళ్లు పెట్టి

కళ్లల్లోకి కళ్లు పెట్టి చూడవెందుకు

చెప్పలేని గుండెకోత పోల్చుకుందుకు

||కళ్లల్లోకి||

మనం అన్నది ఒకే మాటని నాకిన్నాళ్లు తెలుసు

నువ్వు నేను ఇద్దరున్నామంటే నమ్మనంటూ ఉంది మనసు... ఓ... ఓ...

||కళ్లల్లోకి||

ఈనాడే సరికొత్తగా మొదలైందా మన జీవితం

గతమంటూ ఏం లేదని చెరిగిందా ప్రతి జ్ఞాపకం

కనులు మూసుకుని ఏం లాభం కలై పోదుగా ఏ సత్యం

ఎటూ తేల్చని నీ మౌనం ఎటో తెలియని ప్రయాణం

ప్రతిక్షణం ఎదురయ్యే నన్నే దాటగలదా

||కళ్లల్లోకి||

గాలిపటం గగనానిదా ఎగరేసే ఈ నేలదా

నా హృదయం నీ చెలిమిదా ముడివేసే ఇంకొకరిదా

నిన్న మొన్నలన్ని నిలువెల్లా నిత్యం నిన్ను తడిమే వేళ

తడే దాచుకున్న మేఘంలా ఆకాశాన నువ్వు ఎటు ఉన్నా

చినుకులా కరగక శిలై ఉండగలవా

||కళ్లల్లోకి||

52. కన్నుల లోగిలిలో

అ..ఆ లాలల లాలల లా...లాలల లాలల లా

కన్నుల లోగిలిలో వెన్నెల విరిసిందీ చల్లని జాబిలితో స్నేహం కుదిరిందీ

చెలిమి తోడుంటె చాలమ్మ లేనిది ఏముంది అశ చిటికేస్తె చాలమ్మా అందనిదేముందీ

కన్నుల లోగిలిలో వెన్నెల విరిసింది చల్లని జాబిలితో స్నేహం కుదిరింది

గున్నమామి గొంతులో తేనెతీపి నింపుతూ కోయిలమ్మ చేరుకున్నది

ఎండమావి దారిలో పంచదారవాగులా కొత్తపాట సాగుతున్నది

ఒంటరైన గుండెల్లో ఆనందాల అందెలతో అడే సందడిదీ

అల్లిబిల్లి కాంతులతో ఏకాంతాల చీకటినీ తరిమి బంధమిదీ

కల చెరగని కలలను చూడూ కంటికి కావాలి నేనుంటా

కల తరగని వెలుగులు నేడూ ఇంటీకి తోరణమనుకుంటా

కన్నుల లోగిలిలో వెన్నెల విరిసింది చల్లని జాబిలితో స్నేహం కుదిరింది

పంచుకున్న ఊసులూ పెంచుకున్న ఆశలూ తుళ్ళి తుళ్ళి ఆడుతున్నవి

కంచెలేని ఊహలే పంచవన్నె గువ్వలై నింగి అంచు తాకుతున్నవి

కొత్తజల్లు కురిసిందీ బ్రతుకే చిగురు తొడిగేలా వరమై ఈవేళా

వాన విల్లు విరిసిందీ మిన్నూ మన్ను కలిసేలా ఎగసే ఈ వేళా

అణువణువును తడిపిన ఈతడి అమృతవర్షిణి అనుకోనా

అడుగడుగున పచ్చని బాటని బాటాలు పరిచిన వనమును చూస్తున్నా

కన్నుల లోగిలిలో వెన్నెల విరిసిందీ

చల్లని జాబిలితో స్నేహం కుదిరింది

చెలిమి తోడుంటె చాలమ్మ లేనిది ఏముంది

అశ చిటికేస్తె చాలమ్మా అందనిదేముందీ

53. కన్నుల్లో నీ రూపమే

కన్నుల్లో నీ రూపమే.. గుండెల్లో నీ ధ్యానమే

నా ఆశ నీ స్నేహమే నా శ్వాస నీ కోసమే

ఆ ఊసునీ తెలుపేందుకు నా భాష ఈ మౌనమే

కన్నుల్లో నీ రూపమే.. గుండెల్లో నీ ధ్యానమే

నా ఆశ నీ స్నేహమే నా శ్వాస నీ కోసమే

మదిదాచుకున్న రహస్యాన్ని వెతికేటి నీ చూపునా ...

నీ నీలి కన్నుల్లో పడి మునకలేస్తున్న నా మనసు తేలేదెలా..

గిలిగింత పెడుతున్న నీ చిలిపి తలపులతో ఏమో ఎలా వేగడం..

కన్నుల్లో నీ రూపమే.. గుండెల్లో నీ ధ్యానమే

నా ఆశ నీ స్నేహమే నా శ్వాస నీ కోసమే

అదిరేటి పెదవుల్ని బతిమాలుతున్నాను మదిలోని మాటేదనీ..

తలవంచుకుని నేను తెగ ఎదురుచుశాను నీ తెగువ చూడాలనీ

చూస్తూనే వేళంతా తెలవారి పోతుందో ఏమో ఎలా ఆపడం..

కన్నుల్లో నీ రూపమే.. గుండెల్లో నీ ధ్యానమే

నా ఆశ నీ స్నేహమే నా శ్వాస నీ కోసమే

ఆ ఊసునీ తెలుపేందుకు నా భాష ఈ మౌనమే

కన్నుల్లో నీ రూపమే..

గుండెల్లో నీ ధ్యానమే

నా ఆశ నీ స్నేహమే

నా శ్వాస నీ కోసమే



54. కనులు తెరచినా

కనులు తెరచినా కనులు మూసినా కలలు ఆగవేలా

నిజము తెలిసినా కలని చెప్పినా మనసు నమ్మదేలా

ఎదుటే ఎపుడూ తిరిగే వెలుగా

ఇదిగో ఇపుడే చూశా సరిగా

ఇన్నాళ్ళూ నేనున్నది నడిరేయి నిదురలోన

అయితే నాకీనాడే తొలిపొద్దు జాడ తెలిసిందా కొత్తగా ||ఆ||కనులు||

పెదవుల్లో ఈ దరహసం నీకోసం పూసింది

నీ జతలో ఈ సంతోషం పంచాలని పిస్తోంది

అ: ఎందుకనో మది నీ కోసం ఆరాటం పడుతోంది

అయితేనేం ఆ అలజడిలో ఒక ఆనందం ఉంది

ఆ: దూరం బహుచిత్రమని లోకం అనుకుంటుంది కానీ ఆ దూరమే నిన్ను దగ్గర చేసింది

అ: నీలో నా ప్రాణం ఉందని ఇపుడేగా తెలిసింది నీతో అది చెప్పిందా

ఈ జ్ఞాపకాలె నా ఊపిరైనవని ఆ:||కనులు||

అ: ప్రతి నిముషం నా తలపంతా నీ చుట్టూ తిరిగింది ఎవరైనా కనిపెడతారని

కంగారుగా ఉంటోంది

ఆ: నా హృదయం నీ ఊహలతో తెగ ఉరకలు వేస్తోందీ

నాక్కూడా ఈ కలవరమిపుడే పరిచయమయ్యింది

అ: అద్దంలో నా బదులూ అరె నువ్వే కనిపించావే నేనే యిక లేనట్టు నీ లోకరిగించావే

ఆ: ప్రేమా ఈ కొత్త స్వరమని అనుమానం కలిగింది

నువ్వే నా సందేహానికి వెచ్చనైన బుజువియ్యమంది మరి

అ: కనులు తెరిచి ఆ: ||ఎదుటే ఎపుడూ||

అ: ఇన్నాళ్ళు నేనున్నది నడిరేయి నిదురలోన

ఆ: అయితే నాకీనాడే తొలిపొద్దు జాడ తెలిసింది కొత్తగా

కవ్వించకే ఓ ప్రేమా కౌగిళ్ళకే రావమ్మా

చల్లనైన ఓ ప్రేమా చందమామలా రామ్మా

తీయనైన ఓ ప్రేమా తేనెవానలా రామ్మా

ఎదలో ఊయలూగుమా హాయిరాగమా

వేయి కలల చిరునామా ప్రేమా

స్వాతి చినుకులా సందెవెలుగులా

కొత్త వరదలా రామ్మా ప్రేమా

కవ్వించకే ఓ ప్రేమా కౌగిళ్ళకే రావమ్మా

అందమైన బంధనాల వరమా బందనాల చందనాలు గొనుమా

కలే తీరుగా ఒడే చేరుమా

సున్నితాల కన్నె లేత నడుమా కన్నుతోనే నిన్ను కాస్త తడిమా ఇదే తీరుగా ఎదే మీటుమా

సాయం కావాలన్నదీ తాయం ఓ ప్రేమా చేయందిస్తా రామరి సరదా పడదామా

నీవెంటే నీడై వుంటా నిత్యం ఓ ప్రేమా [కవ్వించకే]

వేడుకైన ఆడ ఈడు వనమా వేడివేడి వేడుకోలు వినుమా వయ్యారాలలో విడిది చూపుమా

అగలేని ఆకతాయి తనమా వేగుతున్న వేగమాప తరమా సుతారాలతో జతై చేరుమా

తీరం చేరుస్తున్నదీ నీ నవ్వేనమ్మా భారం తీరుస్తున్నదీ నువ్వే లేవమ్మ

నాప్రాణం నీవే అంటే నమ్మాలే ప్రేమా [కవ్వించకే]

చల్లనైన ఓ ప్రేమా చందమామలా రామ్మా తియనైన ఓ ప్రేమా తేనెవానలా రమ్మా

ఎదలో ఊయలూగుమా హాయిరాగమా వేయి కలల చిరునామా ప్రేమా

స్వాతి చినుకులా సందెవెలుగులా

కొత్త వరదలా రామ్మా ప్రేమా

56. కోపమా నా పైనా

ఆ: కోపమా నా పైనా ఆపవా ఇకనైనా

అంతగా బుస కొడుతుంటే నేను తాళగలనా హొ....

అ: చాలులే నీ నటనా సాగదే ఇటుపైనా

ఎంతగా నసపెడుతున్నా లొంగిపోనె లలనా

ఆ: దరి చేరిన నెచ్చెలిపైనా దయచూపవ కాస్తయినా

అ: మన దారులు ఎప్పటికైనా కలిసేనా ఓ..... ||కోపమా||

ఆ: కస్సుమని కారంగా కసిరినది చాలింకా

ఉరుము వెనుక చినుకుతడిగా కరగవా కనికారంగా

అ:కుదురుగా కడదాకా కలిసి అడుగెయ్యవుగా

కనుల వెనకే కరిగిపోయే కలది గనుకా

ఆ: నను గొడుగై కాసే నువ్వు పిడుగులు కురిపి .....

అ: నువ్వు గొడుగునే ఎగరేస్తావే జబివానా హొ.... ||కోపమా||

ఆ: హొ...తిరిగి నిను నాదాకాచేర్చినది చెలిమేగా

మనసులోని చెలిమి బొమ్మ చెరిపినా చెరగదు గనకా

అ: సులువుగా నీ లాగా మరచి పోలేదింకా

మనసు విలువ నాకు బాగా తెలుసు గనుకా

ఆ: ఎగసే అల ఏనాడైనా తన కడ్లిని విడిచేనా

అ: వదిలేస్తే తిరిగొచ్చేదా క్షణ్మైనా హొ.... ||కోపమా||

57. లా లేలో లిల్లే లేలో

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

మూడు బురుజుల కోట.. ముత్యాల తోట..

ఒంగిట్లో చిన్నారి బావకు.. మురిపాల తీట!!.... 2

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

ఇంతలేసి కళ్లున్న ఇంతి మనసు చేమంతా ముద్దబంతా చెప్పరాదా చిగురంత..

ఇంతలోనే చెప్పుకుంటే కొంటె వయసు అన్ననా వదిలేనా నన్నైనా నిన్నైనా??... 2

కిన్నెరల్లె కన్నె పరువం.. కన్ను మీటి కవ్విస్తే..

వున్నవేడి వుప్పెనలే.. ఉరకలేసి ఊరిస్తే!!

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

గడుసు గాలి పడుచు మొగ్గ తడిమి పోతె కాయౌనా?? పండౌనా?? కామదేవుని పండగౌనా??

కాముడయ్య లగ్గమెట్టి కబురుపెడితే వారమేలా?? వర్జమేలా?? వల్లమాలినా వంక లేల??..2

ముసురుకున్న ముద్దులన్నీ.. మూడు ముళ్ళ గుత్తులైతే..

కలవరించు పాద్దులన్నీ..కాలిపోని కౌగిలైతే!!

మూడు బురుజుల కోట..ముత్యాల తోట.. సందిట్లో వయ్యారి మరదలికి సరసాల మూట!!

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

లా లేలో లిల్లే లేలో రామలా వోయ్ లాల అమ్మలాలో..

58. లలిత ప్రియ కమలం

లలిత ప్రియ కమలం విరిసినది..

లలిత ప్రియ కమలం విరిసినది..కన్నుల కొలనిఇ..ఆ ఆ ఆ

ఉదయ రవికిరణం మెరిసినది.. ఊహల జగతిని..ఆ ఆ ఆ

ఉదయ రవికిరణం మెరిసినది!!

అమృత కలశముగా ప్రతినిమిషం.. 2

కలిమికి దొరకని చెలిమిని కురిసిన అరుదగు వరమిది!!

లలిత ప్రియ కమలం విరిసినది..

రేయి పవలు కలిపే సూత్రం సాంధ్యరాగం.. కాదా నీలో నాలో పాంగే ప్రణయం

నేల నింగి కలిపే బందం ఇంద్రదాపం.. కాదా మన స్నేహం ముడివేసే పరువం..

కలల విరుల వనం.. మన హృదయం 2

వలచిన ఆమని కూరిమి మీరగ చేరిన తరుణం!!

కోటి తలపుల చివురులు తొడిగెను.. తేటి స్వరముల మధువులు చిలికెను

తీపి పలుకుల చిలుకల కిలకిల.. తీగ సాగసుల తొణికిన మిలమిల

పాడుతున్నది ఎదమురళి, రాగఝరి తరగల మృదురవళి

తూగుతున్నది మరులవనీ లేత విరి కులుకుల నటనగని

వేల మధుమాసముల పూల దరహాసముల మససులు మురిసెను!!

లలిత ప్రియ కమలం విరిసినది..కన్నుల కొలనిని..ఆ ఆ ఆ

ఉదయ రవికిరణం మెరిసినది!!

కోరే కోవెల ద్వారం నీవై చేరుకోగ.. కాదా నీకై మ్రోగే ప్రాణం ప్రణవం..

తీసే శ్వాసే ధూపం చూసే దీపం.. కాదా మమకారం నీ పూజా కుసుమం..

మనసు హిమగిరిగా మారినది.. 2

కలసిన మమతల స్వరజతి పశుపతి పదగతి కాగా!!

మేని మలుపుల చెలువపు గమనము.. వీణపలికిన బిలిబిలి గమకము

కాలి మువ్వగ నిలిచెను కాలము..పూల పవనము వేసేను తాళము

గేయమైనది తొలి ప్రాయం.. రాయమని మాయని మధుకావ్యం

స్వాగచించెను ప్రేమ పథం.. సాగినది ఇరువురి బ్రతుకురథం

కోరికల తారకల సీమలకు చేరుకొనె వడి వడి పరువిడి!!

ఉదయ రవికిరణం మెరిసినది.. ఊహల జగతిని..ఆ ఆ ఆ

లలిత ప్రియ కమలం విరిసినది..కన్నుల కొలనిఇ..ఆ ఆ ఆ

లలిత ప్రియ కమలం విరిసినది!!

59. ఎటో వెళ్ళిపోయింది మనసు

ఎటో వెళ్ళిపోయింది మనసు... (2)

ఇలా ఒంటరయ్యింది వయసు..ఓ చల్ల గాలి ఆచూకి తీసీ కబురియ్యలేవా ఏమయిందో

ఎటో వెళ్ళిపోయింది మనసు ఎటెళ్ళిందో అది నీకు తెలుసు

ఓ చల్ల గాలి ఆచూకి తీసీ కబురియ్యలేవా ఏమయిందో ఏమయిందో ఏమయిందో.

ఏ స్నేహమూ కావాలని ఇన్నాళ్ళుగా తెలియలేదూ

ఇచ్చేందుకే మనసుందని నాకెవ్వరు చెప్పలేదూ..

చెలిమి చిరునామా తెలుసుకోగానే రెక్కలొచ్చాయో ఏమిటో..

ఎటో వెళ్ళిపోయింది మనసు...ఇలా ఒంటరయ్యింది వయసు..

ఓ చల్ల గాలి ఆచూకి తీసీ కబురియ్యలేవా ఏమయిందో...ఏమయిందో ఏమయిందో.

కలలన్నవే కొలువుండని కనులుండి ఏమ్ లాభమందీ

ఏ కదలిక కనిపించని శిల లాంటి బ్రతుకెందుకందీ..

తోడు ఒకరుంటే జీవితం ఎంతో వేడుకవుతుంది అంటూ..

ఎటో వెళ్ళిపోయింది మనసు...ఇలా ఒంటరయ్యింది వయసు..

ఓ చల్ల గాలి ఆచూకి తీసీ కబురియ్యలేవా ఏమయిందో

ఎటో వెళ్ళిపోయింది మనసు...ఇలా ఒంటరయ్యింది వయసు..

ఓ చల్ల గాలి ఆచూకి తీసీ కబురియ్యలేవా ఏమయిందో

అహా అహా మనసు...ఇలా ఒంటరయ్యింది వయసు..

ఓ చల్ల గాలి ఆచూకి తీసీ కబురియ్యలేవా ఏమయిందో ..... ఏమయ్యిందో

అహ అహ ...

60. ఎదుట నిలిచింది చూడు

ఎదుట నిలిచింది చూడు .. జలతారు వెన్నెలేమో

ఎదను తడిపింది నేడు .. చినుకంటి చిన్నదేమో

మైమరిచిపోయా మాయలో...

ప్రాణమంత మీటుతుంటే వానవీణలా.....

చరణం 1:

నిజంలాంటి ఈ స్వప్నం .. ఎలా పట్టి ఆపాలి?

కలే ఐతే ఆ నిజం .. ఎలా తట్టుకోవాలీ?

అవునో .. కాదో .. అడగకంది నా మౌనం

చెలివో శిలవో తెలియకుంది నీ రూపం ..

చెలిమి బంధం అల్లుకుందే .. జన్మ ఖైదులా !!

చరణం 2:

నిన్నే చేరుకోలేకా .. ఎటెళ్ళిందో నా లేఖ

వినేవారు లేకా .. విసుక్కుంది నా కేకా

నీదో .. కాదో .. వ్రాసున్న చిరునామా

ఉందో .. లేదో .. ఆ చోట నా ప్రేమా ..

వరం లాంటి శాపమేదో సొంతమైందిలా !!!

61. వెయ్యి కన్నులతో

వెయ్యి కన్నులతో వేచి చూస్తున్నా
తెర చాటు దాటి చేరదా నీ స్నేహం
కోటి ఆశలతో కోరుకుంటున్నా
కరుణించి ఆదరించదా నీ స్నేహం
ప్రాణమే నీకు కానుకంటున్నా
మన్నించి అందుకోవా నేస్తమా
ఎప్పటికీ నా మదిలో కొలువున్నది నువ్వేనా
చెప్పుకునే వీలుందా ఆ సంగతి ఎపుడైనా
రెప్పదాటి రాననే స్వప్నమేమి కానని
ఒప్పుకుంటే నేరమా తప్పుకుంటే న్యాయమా
ఒక్కసారి మ్మ్..ఒకసారి ల ల ల
ఒక్కసారి అయినా చెయ్యి అందించి ఈ వింత దూరాన్ని కరిగించుమా
వెయ్యి కన్నులతో వేచి చూస్తున్నా తెర చాటు దాటి చేరదా నీ స్నేహం
ప్రతి నిమిషం నీ ఎదుటే నిజమై తిరుగుతూ లేనా
నీ హృదయం ఆ నిజమే నమ్మను అంటూ ఉన్నా
వీడిపోని నీడలా వెంట ఉంది నేననీ
చూడలేని నిన్నెలా కలుసుకోను చెప్పుమా
ఎన్ని జన్మలైనా పోల్చుకోవేమో వెదికేది నీలోని నన్నేనని
వెయ్యి కన్నులతో వేచి చూస్తున్నా తెర చాటు దాటి చేరదా నీ స్నేహం
కోటి ఆశలతో కోరుకుంటున్నా
కరుణించి ఆదరించదా నీ స్నేహం
ప్రాణమే నీకు కానుకంటున్నా
మన్నించి అందుకోవా నేస్తమా

62. తూనీగా తూనీగా

తూనీగా తూనీగా ఎందాకా పరుగెడతావే రావే నా వంక

దూరంగా పోనికా ఉంటాలే నీ వెనకాలే రానీ సాయంగా

ఆ వంక ఈ వంక తిరిగావే ఎంచక్కా

ఇంకానా చాలింకా ఇంతేగా నీ రెక్క

ఎగిరేనా ఎప్పటికైనా ఆకాశం దాకా

తూనీగా తూనీగా ఎందాకా పరుగెడతావే రావే నా వంక

దోసిట్లో ఒక్కో చుక్క పోగేసి ఇస్తున్నాగా

వదిలెయ్యకు సీతాకోక చిలుకలుగా

వామో బాగుందే చిట్కా నాకూ నేర్పిస్తే చక్కా

సూర్యున్నే కరిగిస్తాగా చినుకులుగా

సూర్యుడు ఏడి నీతో ఆడి చందమామ అయిపోయాడుగా ఓ..ఓ..ఓ..ఓ..

తూనీగా తూనీగా ఎందాకా పరుగెడతావే రావే నా వంక

ఆ కొంగలు ఎగిరి ఎగిరి సాయంత్రం గూటికి మళ్ళీ

తిరిగొచ్చే దారిని ఎపుడూ మరిచిపోవెలా

ఓసారటు వైపెళుతుంది మళ్ళీ ఇటు వైపొస్తుంది

ఈ రైలుకు సొంతూరేదో గురుతు రాదెలా

కూ కూ బండి మా ఊరింది ఉండిపోవే మాతో పాటుగా ఓ..ఓ..ఓ..ఓ

తూనీగా తూనీగా ఎందాకా పరుగెడతావే రావే నా వంక

దూరంగా పోనికా ఉంటాలే నీ వెనకాలే రానీ సాయంగా

ఆ వంక ఈ వంక తిరిగావే ఎంచక్కా

ఇంకానా చాలింకా ఇంతేగా నీ రెక్క

ఎగిరేనా ఎప్పటికైనా ఆకాశం దాకా

తూనీగా తూనీగా ఎందాకా పరుగెడతావే రావే నా వంక

63. ఉరుములు నీ మువ్వలై

ఉరుములు నీ మువ్వలై మెరుపులు నీ నవ్వులై

తొలకరి మేఘానివై రా అలివేణి

పరుగులు నీ గానమై తరగలు నీ తాళమై ... చిలిపిగా చిందాడవే కిన్నెరసాని

కాలానికే కాలాడక ఆగాలి నువ్వు ఆడే వేళ

అది చూడగా మనసాగక ఆడాలి నీతో నింగి నేల

తకధిమి తాళాలపై తళుకుల తరంగమై ... చిలిపిగా చిందాడవే కిన్నెరసాని

మెలికల మందాకిని కులుకుల బృందావని ... కనులకు విందియ్యవే ఆ అందాన్ని

చంద్రుల్లో కుందేలే మా ఇంట ఉందంటూ మురిసింది ఈ ముంగిలి

చిందాడే కిరణంలా మా ముందు నువ్వుంటే ప్రతిపూట దీపావళి

మా కళ్ళలో వెలిగించవే సిరివెన్నెల

మా ఆశలై నీ అందెలై ఈ మంచు మౌనం మోగే వేళ

ఆ సందడే ఆనందమై ప్రేమించు ప్రాణం పాడే వేళ

ఉరుములు నీ మువ్వలై మెరుపులు నీ నవ్వులై ... తొలకరి మేఘానివై రా అలివేణి

తకధిమి తాళాలపై తళుకుల తరంగమై ... చిలిపిగా చిందాడవే కిన్నెరసాని

నడయాడే నీ పాదం నటవేదమేనంటూ ఈ పుడమే పులకించగా

నీ పెదవే తన కోసం అనువైన కొలువంటూ సంగీతం నిను చేరగా

మా గుండెనే శృతి చేయవా నీ వీణలా

ఈ గాలిలో నీ కేళితో రాగాలు ఎన్నో రేగే వేళ

నీ మేనిలో హరివిల్లునే వర్ణాల వానై సాగే వేళ

ఉరుములు నీ మువ్వలై మెరుపులు నీ నవ్వులై

తొలకరి మేఘానివై రా అలివేణి

తకధిమి తాళాలపై తళుకుల తరంగమై

చిలిపిగా చిందాడవే కిన్నెరసాని

64. వారెవా ఏమి ఫేసు

వారెవా ఏమి ఫేసు అచ్చు హీరోలా ఉంది బాసు

వచ్చింది సినిమా చాన్సు ఇంక వేసెయ్యి మరో డోసు ... 2

పిచ్చెక్కి ఆడియన్సు రెచ్చిపోయెలా చెయ్యి డాన్సు

చెప్పింది చెయ్యరా నీవేరా ముందు డేసు ... [వారెవా ఏమి ఫేసు]

అమితాబచ్చను కన్నా ఏం తక్కువ నువ్వైనా

హాలివుడ్లో అయినా ఎవరెక్కువ నీ కన్నా

ఫైటు ఫీటు ఆట పాట రావా నీకైనా

చిరంజీవైనా పుడుతూనే మెగాస్టార్ అయిపోలేదయ్యా

తెగించే సత్తా చూపందే సడన్ గా స్వర్గం రాదయ్యా

బాలయ్య వెంకటేషూ నాగార్జునా నరేషూ

రాజేంద్రుడూ సురేషూ రాజశేఖరూ అదర్సు

మొత్తంగా అందరూ అయిపోవాలోయ్ మటాషు ... [వారెవా ఏమి ఫేసు]

గుండా రౌడీ దాదా అంటారే బైటుంటే

ఇక్కడ చేసే పన్లే సినిమాల్లో చూపిస్తే

ఓహో అంటూ జై కొడతారు తేడా మేకప్పే

నువ్వుంటే చాల్లే అంటారు కథెందుకు పోన్లే అంటారు

కటౌట్లు గట్రా కడతారు టికెట్లకు కొట్టుకు ఛస్తారు

బావుంది గానీ ప్లాను పట్టీ కొట్టిందో ఏమి గాను

బేకారి బాతు మాను జర దారూ తగ్గించు ఖాను

శకున పక్షిలా తగులుకోకు ముందు

వారెవా ఏమి ఫేసు అచ్చు హీరోలా ఉంది బాసు

వచ్చింది సినిమా చాన్సు ఇంక వేసెయ్యి మరో డోసు

65. వద్దంటే వినడే

వద్దంటే వినడే పోకిరి ముద్దుల్లో ఒకటే కిరికిరి

అర్జెంటుగా ఆహా! ఓహో! అనిపించగా

అందాలలో మందారాలే తెంచేసినాడే

వద్దంటే విననే రామరి

వద్దంటే విననే రామరి ఒళ్ళంత ఒకటే ఆవిరి

చరణం:

ఈ మంచుగాలి కొట్టి వేధించు వేడిపుట్టి

ఒళ్ళంత పాకిందమ్మో ఓహో!

కవ్వించు కాకపుట్టి నా సిగ్గు వెన్నుతట్టి

నీ వెంట పంపిందయ్యో

ఎవరెస్ట్-నైనా కరిగించవా శివమెత్తు నిట్టూర్పులో

ఎవరడ్డమైనా ఎదురించవా యువజంట పట్టింపులు

రాణి యువరాణి ముడివీడుతున్న కైపు చూపులు "వద్దంటే విననే"

దేహాలలో మన సందేహాలే తగ్గించగా

తాపాలలో అహా! సంతాపాలే తప్పించుకోగా "వద్దంటే విననే"

పెళ్ళిడు ముంచుకొచ్చి అల్లాడు ఆశ రెచ్చి అల్లేసుకొమ్మందయ్యో

పిల్లాడి పంచకొచ్చి కిల్లాడి పిచ్చి పెంచి ఒళ్ళోకి రమ్మందమ్మో

మంచాలమైకం దించేయనా ఒయ్యారి లంచాలతో

పొంచున్న దాహం దించేయనా విరజాజి వర్షాలతో

కానీ తొలి బోణీ రవి చూడలేని కన్నె మోజుతో

"వద్దంటే విననే" "దేహాలలో మన సందేహాలే"

"వద్దంటే విననే"

66. వద్దురా...సోదరా

ప: వద్దురా...సోదరా...అరె పెళ్ళంటే నూరేళ్ళమంటరా....

ఆదరా...బాదరా...నువ్వెళ్ళిల్లి గోతిలో పడొద్దురా.....

చెడిపోవద్దు బ్రహ్మచారీ...పడిపోవద్దు కాలుజారీ.... తాళికట్టోద్దు ఖర్మకాలి .....ఆలి అంటేనే భద్రకాళి...

కళ్యాణమే ఖైదురా..జన్మంత విడుదల లేదురా.. నీకొంప ముంచేస్తుందిరా..ఆపుకోలేని ఈ తొందర...

చ: శివ అని నా క్లోజ్ ఫ్రెండ్...లవ్ లో పడి పెళ్ళి చేసుకున్నాడు

కాలేజీలో వాడు గ్రీకు వీరుడు ...మారేజీ కాకముందు రాకుమారుడు

అంతా జరిగి జస్ట్ వన్ మంత్ కాలేదు ఎంతమారిపోయాడో గుర్తుపట్టలేనట్టు....

బక్క చిక్కిపోయి ...మంచి లుక్కు పోయి....ఫేసు పాలిపోయి..జుట్టు రాలిపోయి

ఈ దేవదాసు వాలకం దేనికంటే.... తను దేవిదాసు కావడం వల్ల అంటు

గుక్కపెట్టి ఏడ్చాడు...ముక్కు చీదుకున్నాడు ఒక్క చుక్క మందుకొట్టి ఫ్లాష్ బాక్ చెప్పాడు....

పొద్దున్నలేస్తున్న లేస్తునే తన అందాన్ని పొగడాలి...

మరి ఏపూటకాపూటే...తనకైలవ్యూ చెప్పాలి... ఏం కోరినా తక్షణం ...తీర్చాలిరా ఆ వరం....

కత్తి సామైందిరా కాపురం...పెళ్ళి క్షమించరాని నేరం.... ||2||

చ: అంతెందుకు మా మల్లిగాడు _మా ఊళ్ళో వాడంతటోడు లేడు....

మామూలుగానే వాడు దేశముదురు పెళ్ళితోటె పోయింది వాడి పాగరు

ఇల్లాలు ...అమ్మోరు...పళ్ళేక ఇంటిపోరు చల్లారిపోయింది వాడినెత్తురు

ఒక్కపుట కూడా..ఉండదనుకుంటా...కస్సుమనకుండా ...బుర్రతినకుండా...

వాణ్ణి తిట్టింతిట్టు తిట్టకుండా వెంటపడి తరుముతునే ఉంటదట వీధివెంట...

కోడెనాగు లాంటి వాణి...వానపాము చేసిందిఆలికాదురా అది అనకొండ

ఆ గయ్యాలి యమగోల...కలిగించిందిభక్తి యోగం

ఆ ఇల్లాలి దయవల్ల కనిపించింది ముక్తి మార్గం....

సంసారమే వేస్టని...ఇక సన్యాసమే బెస్టని ...

కాషాయమే కట్టాడురా..కట్టి కాశీకి పోయాడురా.... ||2 ||

67. వేవేల వర్ణాల

వేవేల వర్ణాల ..ఈ నేల కావ్యాన

అలలూ శిలలూ తెలిపే కథలు పలికే నాలో గీతాలై

వేవేల వర్ణాల ఈ నేల కావ్యాన

అలలూ శిలలూ తెలిపే కథలు పలికే నాలో గీతాలై

ఓ గంగమ్మో పొద్దెక్కిపోతోంది తొరగా రాయే...

ఓ తల్లీ గోదారి తుళ్లి తుళ్లి పారేటి పల్లె పల్లె పచ్చాని పందిరి

పల్లె పల్లె పచ్చాని పందిరి ...

నిండు నూరేళ్లు పండు ముత్తైవల్లె ఉండు పంటలకేమి సందడీ

పంట పంటాలకేమి సందడి ...

తండైన తందతైన తండైన తందతైన తండైన తందతైయ్యనా .

తయ్య తండైన తందతైయ్యనా

వానవేలితోటి నేల వీణ మీటే నీలినింగి పాటే వీచెనట

కాళిదాసులాంటి తోచరాసుకున్న కమ్మనైన కవితలే ఈ పూలట

ప్రతికదలికలో నాట్యమే కాదా ప్రతి ఋతువు ఒక చిత్రమే కాదా ... ఎదకే కనులుంటే !

68. వేయి కన్నులతో

వేయి కన్నులతో వేచిచూస్తున్నా

తెరచాటు దాటి చేరదా నీ స్నేహం!

కోటి ఆశలతో కోరుకుంటున్నా

కరుణించి ఆదరించదా నీ స్నేహం!

ప్రాణమే నీకూ కానుకంటున్నా

మన్నించి అందుకోవా నేస్తమా!

||వేయి||

చరణం :

నీ చెలిమే ఊపిరిలా బతికిస్తున్నది నన్ను

నీ తలపే దీపంలా నడిపిస్తున్నది నన్ను

ఎంత చెంత చేరినా సొంతమవని బంధమా

ఎంతగా తపించినా అందనన్న పంతమా

ఎంత ఆశ ఉన్నా నిన్ను పిలిచేదెలాగమ్మా అందాల ఆకాశమా

69. వస్తా నీ వెనుక

వస్తా నీ వెనుక.. ఎటైనా కాదనక

ఇస్తా కానుకగా ఎదైన లేదనక - 2

వేలందించే వలపునతెంచే వేడుక ఇదే గనుకా హే వేడుక ఇదే గనుకా

మైమరపించీ మమతను పంచే (వెచ్చని ముచ్చటగా) - 4

వస్తా నీ వెనుక.. ఎటైనా కాదనక

ఇస్తా కానుకగా ఎదైన లేదనక - 2

కన్నుల్లో నీ రూపం గుండెల్లో నీ స్నేహం

(కన్నుల్లో నీ రూపం రూపం) - 2

ఇకపై నా ప్రాణం ఇకపై నా ప్రాణం

(ఈ జన్మ నీ సొంతం ఈ బొమ్మ నీ నేస్తం) 2

విడవకూ ఈ నిమిషం విడవకూ ఈ నిమిషం

వస్తా నీ వెనుక.. ఎటైనా కాదనక

ఇస్తా కానుకగా ఎదైన లేదనక

వస్తా నీ వెనుక.. ఎటైనా కాదనక

ఇస్తా కానుకగా ఎదైన లేదనక -2

(నర నరం మీటే ప్రియ స్వరం వింటె) - 3

కాలం నిలబడదే కాలం నిలబడదే

ఒడిలో ఒకటేటే ఒడిలో ఒకటేటే

వస్తా నీ వెనుక.. ఎటైనా కాదనక

ఇస్తా కానుకగా ఎదైన లేదనక - 2

70. వేణుమాధవా

వేణుమాధవా.... వేణుమాధవా....

ఏ శ్వాసలో చేరితే గాలి గాంధర్వమౌతున్నదో

ఏ శ్వాసలో చేరితే గాలి గాంధర్వమౌతున్నదో

ఏ మోవిపై వాలితే మౌనమే మంత్ర మౌతున్నదో

ఆ శ్వాసలో నే లీనమై ఆ మోవిపై నే మౌనమై

నినుచేరనీ మాధవా ||ఏ శ్వాసలో||

మునులకు తెలియని జపములు జరిపినదా_మురళీసఖీ

వెనుకటి బ్రతుకున చేసిన పుణ్యమిదా

తనువును నిలువున తొలిచిన గాయములే_తన జన్మకీ

తరగని వరముల సిరులని తలచినదా

కృష్ణా నిన్నుచేరిందీ_ అష్టాక్షరిగ మారిందీ

ఎలా ఇంత పెన్నిధీ వెదురు తాను పొందింది

వేణుమాధవా నీ సన్నిధీ..... ||ఏ శ్వాసలో||

చల్లని నీ చిరునవ్వులు కనపడక_ కనుపాపకీ

నలువైపుల నడిరాతిరి ఎదురవదా

అల్లన నీ అడుగులసడి వినపడక_ హృదయానికీ

అలజడితో అణువణువూ తడబడదా

నువ్వే నడుపు పాదమిది నువ్వేమీటు నాదమిది

నివాళిగా నామది నివేదించు నిమిషమిది...

వేణుమాధవా నీ సన్నిధీ..... ఆ....ఆ...ఆ....

రాధికా హృదయ రాగాంజలీ

నీ పాదముల వ్రాలు కుసుమాంజలీ

ఈ గీతాంజలీ.....

71. సౌందర్య లహరి

సౌందర్య లహరి సౌందర్య లహరి

సౌందర్య లహరి స్వప్న సుందరి నువ్వే నా ఊపిరి

శృంగార నగరి స్వర్ణ మంజరి రావే రసమాధురి

వన్నె చిన్నెల చిన్నారి నీ జంట కోరి

ఎన్ని జన్మలు ఎత్తాలే ఈ బ్రహ్మచారి

కల నుంచి ఇలచేరి కనిపించు ఓసారి [సౌందర్య లహరి]

పాల చెక్కిల్లు దీపాల పుట్టిల్లు ... 2

అదిరేటి అధరాలు హరివిల్లులు

పక్కున చిందిన నవ్వులలో ఆ..ఆ..ఆ

లెక్కకు అందని రతనాలు ఆ..ఆ..ఆ

యతికైనా మతిపోయే ప్రతి భంగిమ

ఎదలోనే పురివిప్పి ఆడింది వయ్యారి [సౌందర్య లహరి]

నీలి కన్నుల్లు నా పాలి సంకెల్లు

నీలి కన్నుల్లు నా పాలి సంకెల్లు

నన్ను చూసి వలవేసి మెలివేయగా

ఊసులు చెప్పిన గుసగుసలు ఆ ఆ ఆ

శ్వాసకు నేర్పెను సరిగమలు ఆ ఆ ఆ

కలగంటి తెలుగింటి కలకంటిని

కొలువుంటే చాలంట నా కంట సుకుమారి

సౌందర్య లహరి స్వప్న సుందరి నువ్వే నా ఊపిరి

సౌందర్య లహరి స్వప్న సుందరి నువ్వే నా ఊపిరి

72. తెలవారదేమో స్వామీ

తెలవారదేమో స్వామీ

తెలవారదేమో స్వామీనీ తలపుల మునుకలో .. అలసిన దేవేరి

అలమేలు మంగకూ.. (2)

తెలవారదేమో స్వామీ

చెలువమునేలగ .. చెంగట లేవని

కలతకు నెలవై నిలచిన నెలతకు

చెలువమునేలగ .. చెంగట లేవని

కలతకు నెలవై నిలచిన నెలతకు

కలల అలజడికి నిద్దుర కరవై

కలల అలజడికి నిద్దుర కరవై

అలసిన దేవేరి .. అలసిన దేవేరి

అలమేలు మంగకూ..

తెలవారదేమో స్వామీ

మక్కువ మీరగ .. అక్కున జేరిచి

అంగజు కేళిని పొంగుచు తేల్చగ

మక్కువ మీరగ .. అక్కున జేరిచి

అంగజు కేళిని పొంగుచు తేల్చగ

ఆ మత్తు నే మది మరి మరి తలచగా..

మరి మరి తలచిగ..

అలసిన దేవేరి .. అలమేలు మంగకూ..

తెలవారదేమో స్వామీ..

73. తెలుసా... మనసా

తెలుసా... మనసా... ఇది ఏనాటి అనుబంధమో

తెలుసా... మనసా... ఇది ఏజన్మ సంబంధమో

తరిమిన ఆరు కాలాలు ఏడు లోకాలు చేరలేని ఒడిలో

విరహపు జాడలేనాడు వేడి కన్నేసి చూడలేని జతలో

శత జన్మాల బంధాల బంగారు క్షణమిది!

తెలుసా... మనసా... ఇది ఏనాటి అనుబంధమో

తెలుసా... మనసా... ఇది ఏజన్మ సంబంధమో

ఎన్నడూ తీరిపోని ఋణముగా ఉండిపో

చెలిమితో తీగ సాగే మల్లెగా అల్లుకో

లోకమే.. మారినా.. కాలమే.. ఆగినా

మన ఈ గాథ మిగలాలి తుదిలేని చరితగ !

తెలుసా... మనసా... ఇది ఏనాటి అనుబంధమో

ప్రతిక్షణం నా కళ్ళలో నిలిచె నీ రూపం

బ్రతుకులో అడుగడుగునా నడిపె నీ స్నేహం

ఊపిరే... నీవుగా... ప్రాణమే... నీదిగా

పదికాలాలు ఉంటాను నీ ప్రేమ సాక్షిగ !

తెలుసా... మనసా... ఇది ఏనాటి అనుబంధమో

తెలుసా... మనసా... ఇది ఏజన్మ సంబంధమో

తరిమిన ఆరు కాలాలు ఏడు లోకాలు చేరలేని ఒడిలో

విరహపు జాడలేనాడు వేడి కన్నేసి చూడలేని జతలో

శత జన్మాల బంధాల బంగారు క్షణమిది!

తెలుసా... మనసా... ఇది ఏనాటి అనుబంధమో

74. తరలిరాద

తరలిరాద తనే వసంతం..తన దరికిరాని వనాలకోసం ... 2

గగనాల దాకా అల సాగకుంటే.. మేఘాలరాగం ఇల చేరుకోదా??

తరలిరాద తనే వసంతం..తన దరికిరాని వనాలకోసం

వెన్నెల దీపం కొందరిదా?? అడవిని సైతం వెలుగు కదా!!

వెన్నెల దీపం కొందరిదా?? అడవిని సైతం వెలుగు కదా!!

ఎల్లలు లేని.. చల్లని గాలి.. అందరికోసం..అందునుకదా!!

ప్రతి మదిని లేపే..ప్రభాతరాగం పదే పదే చూపే ..ప్రధాన మార్గం..

ఏది సొంతం కోసం కాదను సందేశం.. పంచే గుణమే పోతే ప్రపంచమే శూన్యం..

ఇది తెలియని మనుగడ కథ దిశనెరుగని గమనము కదా!! [తరలిరాద]

బ్రతుకున లేని శ్రుతి కలదా..ఎదసడిలోనే లయలేదా??

బ్రతుకున లేని శ్రుతి కలదా..ఎదసడిలోనే లయలేదా??

ఏ కళకైనా..ఏ కలకైనా.. జీవితరంగం వేదిక కాదా!!

ప్రజాధనం కాని..కళావిలాసం ఏ ప్రయోజనం లేని ..వృధా వికాసం..

కూసే కోయిల పోతే కాలం ఆగిందా?? పారే ఏరే పాడే మరో పదం రాదా??

మురళికి గల స్వరమున కళ పెదవిని విడి పలకదు కద!!

తరలిరాద తనే వసంతం..తన దరికిరాని వనాలకోసం

గగనాల దాకా అల సాగకుంటే..

మేఘాలరాగం ఇల చేరుకోదా??

తరలిరాద తనే వసంతం..తన దరికిరాని వనాలకోసం

75. సామజవరగమన

నీ కాళ్లను పట్టుకుని వదలనన్నవి చూడే నా కళ్లు

ఆ చూపులనల్లా తొక్కుకు వెళ్లకు దయలేదా అసలు (2 సార్లు)

నీ కళ్లకు కావలి కాస్తయే కాటుకలా నా కలలు

నువ్వు నులుముతుంటే ఎర్రగ కంది చిందేనే సెగలు

నా ఊపిరి గాలికి ఉయ్యాలలూగుతు ఉంటే ముంగురులు

నువ్వు నెట్టేస్తే ఎలా నిట్టూర్చవటే నిష్టూరపు విలవిలలు

సామజవరగమన.. నిను చూసి ఆగ గలనా

మనసు మీద వయసుకున్న అదుపు చెప్ప తగున (2)

నీ కాళ్లను పట్టుకుని వదలనన్నవి చూడే నా కళ్లు

ఆ చూపులనల్లా తొక్కుకు వెళ్లకు దయలేదా అసలు

మల్లెల మాసమా.. మంజుల హాసమా..

ప్రతి మలుపులోన ఎదురుపడిన వెన్నెల వనమా..

విరిసిన పించెమా.. విరుల ప్రపంచమా..

ఎన్నెన్ని వన్నె చిన్నెలంటె ఎన్నగ వశమా..

అరె, నా గాలే తగిలినా.. నా నీడే తరిమినా..

ఉలకవా.. పలకవా.. భామా..

ఎంతో బ్రతిమాలినా.. ఇంతేనా అంగనా..

మదిని మీటు మధురమైన మనవిని వినుమా..

సామజవరగమన.. నిను చూసి ఆగ గలనా

మనసు మీద వయసుకున్న అదుపు చెప్ప తగున (2)

నీ కాళ్లను పట్టుకుని వదలనన్నవి చూడే నా కళ్లు

ఆ చూపులనల్లా తొక్కుకు వెళ్లకు దయలేదా అసలు

ఏచోట ఉన్నా... నీ వెంటలేనా...

సముద్రమంతా నా కన్నుల్లో కన్నీటి అలలవుతుంటే

ఎడారి అంతా నా గుండెల్లో నిట్టూర్పు సెగలవుతుంటే

రేపు లేని చూపు నేనై శ్వాస లేని ఆశ నేనై మిగలనా

నువ్వే నువ్వే కావాలంటుంది పదే పదే నాప్రాణం

నిన్నే నిన్నే వెంటాడుతు ఉంది ప్రతిక్షణం నా మౌనం

ఏచోట ఉన్నా... నీ వెంటలేనా...

||సముద్రమంతా||

నేల వైపు చూసీ నేరం చేశావని నీలి మబ్బు నిందిస్తుందా వాన చినుకుని

గాలి వెంట వెళ్ళే మారం మానుకోమని తల్లి తీగ బంధిస్తుందా మల్లెపూవుని

ఏమంత పాపం ప్రేమ ప్రేమించడం ఇకనైనా చాలించమ్మా వేధించడం

చెలిమై కురిసే సిరివెన్నెలవా క్షణమై కరిగే కలవా

||నువ్వే నువ్వే||

వేలు పట్టి నడిపిస్తుంటే చంటిపాపలా నా అడుగులు అడిగే తీరం చేరేదెలా

వేరేవరో చూపిస్తుంటే నా ప్రతి కలా కంటిపాప కోరే స్వప్నం చూసేదెలా

నాక్కూడ చోటోలేని నా మనసులో నిన్నుంచగలనా ప్రేమ ఈ జన్మలో

వెతికే మజిలీ దొరికే వరకు నడిపే వెలుగై రావా

నువ్వే నువ్వే కావాలంటుంది పదే పదే నాప్రాణం

నిన్నే నిన్నే వెంటాడుతు ఉంది ప్రతిక్షణం నా మౌనం

77. శుభలేఖ రాసుకున్నా

శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో.. అది మీకు పంపుకున్న అపుడే కలలో..

పుష్యమి పువ్వుల పూజ చేస్తా బుగ్గన చుక్కలతో.. ఒత్తిడి వలపుల గంధమిస్తా..పక్కలలో!!

శుభలేఖ అందుకున్నా కలయో నిజమో.. తొలిముద్దు జాబు రాశా చెలికే ఎప్పుడో..

శారద మల్లెల పూలజల్లే వెన్నెల నవ్వులలో శ్రావణ సంధ్యను రంగరిస్తా కన్నులతో!!

శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో.. తొలిముద్దు జాబు రాశా చెలికే ఎప్పుడో!!

చైత్రమాసమొచ్చెనేమో చిత్రమైన ప్రేమకి?? కోయిలమ్మ కూసెనేమో గొంతునిచ్చి కొమ్మకి..

మత్తుగాలి వీచెనేమో మాయదారి చూపుకి.. మల్లెమబ్బు లాడెనేమో బాలనీలవేణికి!!

మెచ్చి మెచ్చి చూడసాగే గుచ్చే కన్నులు.. గుచ్చి గుచ్చి కెరిలించే నచ్చే వన్నెలు..

అంతేలే, కథ అంతేలే, అదంతేలే!!

శుభలేఖ అందుకున్నా కలయో నిజమో.. తొలిముద్దు జాబు రాశా చెలికే ఎప్పుడో..

పుష్యమి పువ్వుల పూజ చేస్తా బుగ్గన చుక్కలతో.. ఒత్తిడి వలపుల గంధమిస్తా..పక్కలలో!!

శుభలేఖ అందుకున్నా కలయో నిజమో.. శుభలేఖ రాసుకున్న ఎదలో ఎపుడో..

హంసలేఖ పంపలేక హింస పడ్డ ప్రేమకి.. ప్రేమలేఖ రాసుకున్నా పెదవి రాని మాటతో..

రాధలాగ మూగబోయా పాన్న చెట్టు నీడలో.. వేసవల్లె వేచివున్నా వేణుపూల తోటలో!!

వాలుచూపు మోసుకొచ్చే ఎన్నో వార్తలు.. ఒళ్ళో దాటి వెళ్ళ సాగేఎన్నో వాంఛలు..

అంతేలే, కథ అంతేలే, అదంతేలే!!

శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో..

శుభలేఖ అందుకున్నా కలయో నిజమో..

సిరిసిరి మువ్వలు ఆ విరిసిన పువ్వులు

చిరుచిరు ఆశలు ఈ గలగల ఊసులు

కలబోసి చేసినవి కిలకిల నవ్వులు

వెలబోసి ఈ సిరులు కొనలేరెవ్వరు

దేవుడే ఆ దివి నుండి పంపిన దీవెనలు

ఎప్పుడూ ఈ కోవెలలో వెలిగే దీపాలు [సిరిసిరి మువ్వలు]

అల్లరంత సిరిమువ్వలై ఘల్లుఘల్లుమంటే హోయ్

నిలువలేక నిశ్శబ్దమే విసుగుపుట్టి పోదా

సంతోషం కూడా తనకి చిరునామా అవ్వాలని

కన్నీరు చేరుకుంది తెగ నవ్వే మనకళ్ళనీ

ఈ మణికాంతి వెలుగుతుఉంటే

ఈ మణికాంతి వెలుగుతు ఉంటే

చీకటి రాదే కన్నులకెదురుగ [సిరిసిరి మువ్వలు]

కలబోసి చేసినవి కిలకిల నవ్వులు

వెలబోసి ఈ సిరులు కొనలేరెవ్వరు

దేవుడే ఆ దివి నుండి పంపిన దీవెనలు

ఎప్పుడూ ఈ కోవెలలో వెలిగే దీపాలు

సిరిసిరి మువ్వలు ఆ విరిసిన పువ్వులు

చిరుచిరు ఆశలు ఈ గలగల ఊసులు

79. బౌరా అమ్మక చెల్ల

బౌరా అమ్మక చెల్ల ఆలకించి నమ్మటమెల్లా ... 2

అంత వింతగాధల్లో ఆనందలాల

బాపురే బ్రహ్మకుచెల్లా వైనమంత వల్లించవెల్లా రేపల్లె వాడల్లో ఆనంద లీల

అయినవాడే అందరికి అయినా అందడు ఎవ్వరికి (2)

బాలుడా గోపాలుడా లోకాల పాలుడా తెలిసేది ఎలా ఎలా చాంగుభళా... 2

\\బౌరా అమ్మకచెల్లా \\

నల్లరాతి కండలతో కరుకైనవాడే వెన్నముద్ద గుండెలతో కరుణించు తోడే

నల్లరాతి కండలతో కరుకైనవాడే ఆనందలాల

వెన్నముద్ద గుండెలతో కరుణించు తోడే ఆనందలీల

ఆయుధాలు పట్టను అంటూ బావ బండి తోలిపెట్టే ఆనందలాల

జాణ జాన పదాలతో జ్ఞాననీతి పలుకునటే ఆనందలీల

బాలుడా గోపాలుడా లోకాల పాలుడా తెలిసేది ఎలా ఎలా చాంగుభళా

బౌరా అమ్మక చెల్ల ఆలకించి నమ్మటమెల్లా అంత వింతగాధల్లో ఆనందలాల

బాపురే బ్రహ్మకుచెల్లా వైనమంత వల్లించవెల్లా రేపల్లె వాడల్లో ఆనంద లీల

ఆలమంద కాపరిలా కనిపించలేదా ఆనందలాల

ఆలమందు కాకుడిలా అనుపించు కాదా ఆనందలీల

వేలితో కొండను ఎత్తే కొండంత వేలు పట్టే ఆనందలాల

తులసి దళానికే తేలిపోయి తూగునటే ఆనందలీల

బాలుడా గోపాలుడా లోకాల పాలుడా తెలిసేది ఎలా ఎలా చాంగుభళా

ఆఆ బౌరా అమ్మక చెల్ల ఆలకించి నమ్మటమెల్లా

అంత వింతగాధల్లో ఆనందలాల

బాపురే బ్రహ్మకుచెల్లా వైనమంత వల్లించవెల్లా

రేపల్లె వాడల్లో ఆనంద లీల

80. పల్లవించు

పల్లవించు తొలిరాగమే సూర్యోదయం

పరవశించు ప్రియగానమే చంద్రోదయం

సరికొత్తగ సాగు ఈ పాట విధిదారులు మారే సయ్యాట

ఒక చల్లని తోడు చేయూత నాపాటల తీగ తొలిపూట

నాలుగు దిక్కులు నా చిరుపాటలు అల్లుకునే సమయం

రెక్కలు విప్పుకు చుక్కలసీమకు సాగేను నా పయనం [పల్లవించు]

పలికే గుండె వేణువులో స్నేహమే ఊపిరీ

కదిలే కలల సరిగమలే పాటలో మాధురీ

కలిసినవి కొయిలలెన్నో శ్రోతల వరుసలలో

శీలలైనా చిగురించెను నా పల్లవి పలుకులలో

ఇంద్రధనస్సు సైతం తనలో రంగులనే

ఇప్పటి కిప్పుడు సప్తస్వరాలుగా పలికెను నాతోనే [పల్లవించు]

బ్రతుకే పాటగామారీ బాటయే మార్చగా

వెతికే వెలుగు లోకలే ఎదురుగా చేరగా

అణువణువూ ఇటు వింటున్నా నాస్వరమే పలికే

అడుగడుగున అ స్వరములలో సిరులేన్నో చిలికే

ఆలకించెనే కాలం నా అలాపనయై

పాటల జగతికి ఏలే రాణిగ వెలిగే శుభవేళా [పల్లవించు]

సరికొత్తగ సాగు ఈ పాట విధిదారులు మారే సయ్యాట

ఒక చల్లని తోడు చేయూత నాపాటల తీగ తొలిపూట

నాలుగు దిక్కులు నా చిరుపాటలు అల్లుకునే సమయం

రెక్కలు విప్పుకు చుక్కలసీమకు సాగేను నా పయనం

81. పెదవి దాటని

పెదవి దాటని మాటొకటుంది తెలుసుకో సరిగా హే హే హే

అడుగుతావని ఆశగా ఉంది అడగవే త్వరగా లలలలలా

అడగరానిది ఏమిటి ఉంది తెలుపవా సరిగా హో హో హో

మనసు చాటున ఎందుకు ఉంది తెరలు తీ త్వరగా లల లల లా

మనసు నిన్నే తలచుకుంటోంది వినపడదా దాని గొడవ

తలచుకునే అలసిపోతోందా కలుసుకునే చొరవ లేదా

ఇబ్బందిపడి ఎన్నాళ్ళిలా ఎలాగ మరి

అందాల సిరి ఒళ్ళో ఇలా వచ్చేస్తే సరి హే హే హే

పెదవి దాటని మాటొకటుంది తెలుసుకో సరిగా హే హే హే

అడుగుతావని ఆశగా ఉంది అడగవే త్వరగా

ఇదిగిదిగో కళ్ళలో చూడు కనపడదా ఎవ్వరున్నారు

ఎవరెవరో ఎందుకుంటారు నీ వరుడే నవ్వుతున్నాడు

ఉండాలి నువ్వు నూరేళ్ళిలా చిలిపి కల

బాగుందిగాని నీ కోరిక కలైతే ఏలా హే హే హే

పెదవి దాటని మాటొకటుంది తెలుసుకో సరిగా హే హే హే

అడుగుతావని ఆశగా ఉంది అడగవే త్వరగా లలలలలా

హే కోయిలా.. ఓ కోయిలా...

హే కోయిలా.. ఓ కోయిలా...

హే కోయిలా.. ఓ కోయిలా...

హే కోయిలా.. ఓ కోయిలా...

82. పొద్దే రాని లోకం

పొద్దే రాని లోకం నీది నిద్రే లేని మైకం నీది

పొద్దే రాని లోకం నీది నిద్రే లేని మైకం నీది

పాపం ఏలాలి పాడాలి జాబిలి అయినా ఏ జోల వింటుంది నీ మది

వేకువనైనా వెన్నెలనైనా చూడని కళ్ళే తెరిచేలా ఇలా నిను లాలించేదా లేలేమ్మని

మిత్రమా మిత్రమా మైకమే లోకమా మెల్లగా చల్లగా మేలుకో నేస్తమా

ఎన్నో రుచులు గల బ్రతుకుంది ఎన్నో ఋతువులతో పిలిచింది

చేదోక్కటే నీకు తెలిసున్నది రేయొక్కటే నువ్వు చూస్తున్నది

ఉదయాలనే వెలి వేస్తానంటావా కలకాలమూ కలలోనే ఉంటావా

నిత్యమూ నిప్పునే తాగినా తీరని నీ దాహం తీర్చే కన్నీరిది

మిత్రమా మిత్రమా మైకమే లోకమా మిత్రమా మిత్రమా శూన్యమే స్వర్గమా

నీలో చూడు మంచి మనసుంది ఏదో నాడు మంచు విడుతుంది

వాల్మీకిలో ఋషి ఉదయించినా వేమన్నలో భోగి నిదురించినా

మదిలో ఇలా రగలాలి ఓ జ్వాల

మలినాలనే మసిచేస్తూ మండేలా

అగ్నిలో కాలినా స్వర్ణమై తేలదా

నిను తాకిందేమో ఈ వేదన

మిత్రమా మిత్రమా మట్టిలో రత్నమా

మిత్రమా మిత్రమా మబ్బులో చంద్రమా

పొద్దే రాని లోకం నీది నిద్రే లేని మైకం నీది

పాపం ఏలాలి పాడాలి జాబిలి

అయినా ఏ జోల వింటుంది నీ మది

83. ఒకే ఒక మాట

ఒకే ఒక మాట మదిలోన దాగుంది మౌనంగా

ఒకే ఒక మాట పెదవోపలేనంత తీయంగా

నా పేరు నీ ప్రేమనీ

నా దారి నీ వలపనీ

నా చూపు నీ నవ్వనీ

నా ఊపిరే నువ్వనీ

నీకు చెప్పాలని ...

నేను అని లేను అని చెబితె ఏం చేస్తావు

నమ్మనని నవ్వుకొని చాల్లె పొమ్మంటావు

నీ మనసులోని ఆశగా నిలిచేది నేననీ

నీ తనువులోని స్పర్శగా తగిలేది నేననీ

నీ కంటిమైమరుపులో నను పొల్చుకొంటాననీ

తల ఆంచి నీ గుండెపై నా పేరు వింటాననీ

నీకు చెప్పాలని

నీ అడుగై నడవడమే పయనమన్నది పాదం

నిను విడిచి బతకడమే మరణమన్నది ప్రాణం

నువు రాకముందు జీవితం గురుతైన లేదనీ

నిను కలుసుకున్న ఆ క్షణం నను ఎొదిలిపోననీ

ప్రతి ఘడియ ఓ జన్మగా నే గడుపుతున్నాననీ

ఈ మహిమ నీదేననీ నీకైన తెలుసా అనీ

నీకు చెప్పాలని

84. ఒక్కసారి చెప్పలేవా

ఒక్కసారి చెప్పలేవా నువ్వు నచ్చావని ఓ..

చెంత చేరి పంచుకోవా ఆశ నీ శ్వాసని

మన గుండె గుప్పెడంత తన ఊహ ఉప్పెనంత

ఒదిగుండమనక ఒదిలేయమంటు బతిమాలుతున్న వేళ

వెన్నెలేదో వేకువేదో నీకు తెలుసా మరి ఓ..

నిదుర పాయే మదిని గిల్లి ఎందుకా అల్లరి

చందమామ మనకందదని ముందుగానే అది తెలుసుకుని

చేయి చాచి పిలవద్దు అని చంటిపాపలకి చె బుతామా

లేని పోని కలలెందుకని మేలుకుంటే అవి రావు అని

జన్మలోనె నిదరోకు అని కంటిపాపలకి చె బుతామా

కలలన్నవి కలలని నమ్మనని అవి కలవని పిలవకు కలవమని

మది మీటుతున్న మధురానుభూతి మననడిగి చేరుతుందా

||ఒక్కసారి||

అందమైన హరివిల్లులతో వంతెనేసి చిరిజల్లులతో

చుక్కలన్ని దిగి వస్తుంటే కరిగిపోని దూరం ఉందా

అంతులేని తన అల్లరితో అలుపు లేని తన అలజడితో

కెరటమెగిరి పడుతూ ఉంటే ఆకాశం తెగి పడుతుందా

మనసుంటే మార్గం ఉంది కదా అనుకుంటే అందనిదుంటుందా

అనుకున్నవన్ని మనకందినట్టే అనుకుంటే తీరిపోదా

||ఒక్కసారి||

85. ఒంపుల వైఖరీ

ఒంపుల వైఖరీ .. సొంపుల వాకిలీ .. ఇంపుగ చూపవే వయ్యారీ

వెల్లువ మాదిరీ .. అల్లరి ఆకలీ .. ఎందుకు పోకిరీ చాలు మరీ

మోవినీ .. మగతావినీ .. ముడి వేయనీయవా

కాదనీ .. అనలేననీ .. గడి అయిన ఆగవా

అదుపూ పాదుపూ లేనీ ఆనందం కావాలీ

హద్దూ పాద్దూ లేనీ ఆరాటం ఆపాలీ \\ ఒంపుల వైఖరీ\\

మాంగల్యం తంతునానేన మమజీవన హేతునా

కంఠే భద్రామి శుభకే త్వం జీవ శరదస్యకం

త్వం జీవ శరదస్యకం .. త్వం జీవ శరదస్యకం !

కాంక్షలో కైపు నిప్పూ .. ఎంతగా కాల్చినా

దీక్షగా ఓర్చుకున్నా .. మోక్షమే ఉండదా

శ్వాసలో మోహదాహం .. గ్రీష్మమై వీచగా

వాంఛతో వేగు దేహం .. మరయాగ వాటికా

కాలమే కాలిపోయే ఆజ్యమే పోయవా

మౌనమే గానమయ్యే మూర్తమే చూడవా \\ ఒంపుల వైఖరీ\\

నిష్ఠగా నిన్ను కోరీ .. నీమమే దాటినా

కష్టమే సేద తీరే .. నేస్తమే నోచనా

నిద్రహం నీరు గారే .. జ్వాలలో నించినా

నేర్పుగా ఈది చేరే .. నిశ్చయం మెత్తనా

సోయగం సొంతమయ్యే స్వర్గమై చేరవా

మధనమే అంతమయ్యే అమృతం అందుకో \\ ఒంపుల వైఖరీ\\

మోవినీ .. మగతావినీ .. ముడి వేయనీయవా

కాదనీ .. అనలేననీ .. గడి అయిన ఆగవా

అదుపూ పాదుపూ లేనీ ఆనందం కావాలీ

హద్దూ పాద్దూ లేనీ ఆరాటం ఆపాలీ \\ ఒంపుల వైఖరీ\\

86. నువ్వంటే నాకిష్టమని

అ:నువ్వంటే నాకిష్టమని అన్నది నాప్రతి శ్వాస

ఆ:నువ్వేలే నా లోకమని అన్నది నాప్రతి ఆశ

అ: నీ నవ్వులో శృతి కలిపి పాడగా

ఆ:నీ నీడలో అణువణువు ఆడగా

ఇ: అనురాగం పలికింది సంతోషం స్వరాలుగా అ:||నువ్వంటే||

అ:చ: నువ్వునా వెంట ఉంటే అడుగడుగునా నడుపుతుంటే

ఎదురయే నా ప్రతి కలా నిజమల్లే.... కనిపించదా

ఆ: నిన్నలా చూస్తూఉంటే మైమరపు నన్నల్లుతుంటే

కనపడే నిజమే ఇలా కలలాగ అన్పించదా

అ:వరాలన్ని సూటిగా యిలా నన్ను చేరగా

ఆ: సుదూరాల తారక ....సమీపాన వాలగా

అ: లేనేలేదు.... యింకే కోరిక..... ఆ:||నువ్వంటే||

ఆ:చ ఆగిపోవాలి కాలం ,మన సొంతమై ఎల్లకాలం

నిన్నగా సనసన్నగా చేజారి పోనీయకా

అ: చూడునా యింద్రజాలం వెనుతిరిగి వస్తుంది కాలం

రేపుగా మనపాపగా పుడుతుంది సరికొత్తగా

ఆ: నువ్వు నాకు తోడుగా నేను నీకు నీడగా

అ:ప్రతీ రేయి తీయగా పిలుస్తోంది హాయిగా

ఆ: ఇలా ఉండిపోతే చాలుగా.....

అ:||నువ్వంటే||

87. నువ్వేం మాయ

నువ్వేం మాయ చేశావోగానీ ఓ మనసా చెప్పమ్మా నిజాన్ని
క్షణం ఆగనంటోంది ఓణి మరీ చిలిపిదీ వయసు బాణీ
హయ్య హయ్యారే హయ్యారే హయ్యా చిందులేస్తున్న ఈ అల్లరి
ఓ సయ్యా సయ్యారే సయ్యారే సయ్యా ఎటు పోతుందో ఏమో మరి
నువ్వేం మాయ చేశావోగానీ ఓ మనసా చెప్పమ్మా నిజాన్ని
క్షణం ఆగనంటోంది ఓణి మరీ చిలిపిదీ వయసు బాణీ
ఔరా పంచ కళ్యాణి పైన వస్తాడంట యువరాజు అవునా
నువ్వేమైనా చూశావా మైనా తెస్తున్నాడా ముత్యాల మేనా
హయ్య హయ్యారే హయ్యారే హయ్యా మొగలి పువ్వంటి మొగుడెవ్వరే
ఓ సయ్యా సయ్యారే సయ్యారే సయ్యా మేళ తాళాల మనువెప్పుడే
ఔరా పంచ కళ్యాణి పైన వస్తాడంట యువరాజు అవునా
నువ్వేమైనా చూశావా మైనా తెస్తున్నాడా ముత్యాల మేనా
కలా నువ్వు ఏ చాటునున్నా అలా ఎంత కవించుతున్నా
ఇలా నిన్ను వెంటాడి రానా ఎలాగైనా నిను కలుసుకోనా
హయ్య హయ్యారే హయ్యారే హయ్యా ఆశ పడుతున్న ఈ నా మది
ఓ సయ్యా సయ్యారే సయ్యారే సయ్యా అది తీరేది ఎపుడన్నది
నువ్వేం మాయ చేశావోగానీ ఓ మనసా చెప్పమ్మా నిజాన్ని
క్షణం ఆగనంటోంది ఓణి మరీ చిలిపిదీ వయసు బాణీ

88. నువు ఎవ్వరి ఎదలో

నువు ఎవ్వరి ఎదలో పువ్వుల ఋతువై ఎప్పుడు వస్తావో

నిను నమ్మిన జతలో నవ్వులు చిదిమి ఎందుకు పోతావో

తెలియదే ఎవ్వరికీ ....తేలదే ఎన్నటికీ.....

అందుకే నీ కథకీ .... అంతులేదెప్పటికీ....

తీరాలులేవే ప్రేమా... నీ దారికి

చ: || కలతలే కోవెలై కొలువయే విలయమా...

వలపులో నరకమే వరమనే విరహమా....

తాపమే దీపమా..వేదనే వేదమా....

శాపమే దీవెనా నీకిదే న్యాయమా....

కన్నీరు అభిషేకమా నిరాశ నైవేద్యమా

మదిలో మంటలే యాగమా....

ప్రణయమా .....!!! ||నువ్వు ఎవ్వరి ఎదలో||

చ: రెప్పలే దాటదే ఎప్పుడూ ఏకల....

నింగినే తాకదే కడలిలో ఏ అల..

నేలపై నిలవదే మెఱుపులో మిలమిల

కాంతిలా కనబడే .... భ్రాంతి ఈ వెన్నెల....

అరణ్యాల మార్గమా... అసత్యాల గమ్యమా....

నీతో పయనమే పాపమా

ప్రణయమా... || నువ్వు ఎవ్వరి ఎదలో||

89. నువ్వు...నువ్వు

ప: నువ్వు...నువ్వు...నువ్వు నువ్వు, నువ్వు...నువ్వు ...నువ్వు....

నువ్వు...నువ్వు..నువ్వు,నువ్వు.....నువ్వు...నువ్వు...నువ్వు...

నాలోనే నువ్వు నాతోనేనువ్వు నా చుట్టూ నువ్వు నేనంతా నువ్వు

నాపెదవిపైన నువ్వు నా మెడవంపున నువ్వు నా గుండె మీద నువ్వు నా ఒళ్లంతా నువ్వు

బుగ్గల్లో నువ్వూ... మెగ్గల్లే నువ్వు...ముద్దేసే నువ్వూ

నిద్దర్లో నువ్వూ... పాద్దుల్లో నువ్వు ప్రతినిముషం నువ్వూ ||నువ్వు||

చ: నా వయసును వేధించే వెచ్చదనం నువ్వు--- నా మనసును లాలించే చల్లదనం నువ్వు

పైటే బరువనిపించే పచ్చిదనం నువ్వు--- బైట పడాలనిపించే పిచ్చిదనం నువ్వు

నాప్రతి యుద్ధం నువ్వూ నా సైన్యం నువ్వు--- నాప్రియ శత్రువు నువ్వూ....నువ్వూ....

మెత్తని మల్లె గిల్లె తొలిచినుకే నువ్వు నచ్చే కష్టం నువ్వూ... నువ్వూ... ||నువ్వు||

చ: నా సిగ్గును దాచుకునే కొగిలివే నువ్వు --- నా వన్నీ దోచుకునే కోరికవే నువ్వు

ముని పంటితో నను గిచ్చే నేరానివి నువ్వు ---నా నడుమును నడిపించే నేస్తానివి నువ్వు

తీరని దాహం నువ్వు నా మోహం నువ్వు ... తప్పని స్నేహం నువ్వూ....నువ్వూ....

తీయని గాయం చేసే అన్యాయం నువ్వు

అయినా ఇష్టం నువ్వూ...నువ్వూ.... ||నువ్వు||

మైమరిపిస్తూ నువ్వు మురిపిస్తుంటే నువ్వు...నే కోరుకునే నా మరోజన్మ నువ్వు

కైపెక్కిస్తూ నువ్వు కవ్విస్తుంటే నువ్వు --- నాకే తెలియని నా కొత్తపేరు నువ్వు

నా అందం నువ్వు ఆనందం నువ్వు --- నేనంటే నువ్వూ....

నా పంతం నువ్వు....నా సొంతం నువ్వు

నా అంతం నువ్వూ...

||నువ్వు||

90. నేను నేనుగా లేనే

నేను నేనుగా లేనే నిన్న మొన్నలా....

లేనిపోనిఊహల్లో ..ఏమిటో ఇలా....

ఉన్నపాటుగా ఏదో ..కొత్త జన్మలా....

ఇప్పుడే ఇక్కడే ..పుట్టినట్టుగా... ||నేను||

చ: పూలచెట్టు ఊగినట్టు ...పాలబొట్టు చిందినట్టు

అల్లుకుంది నా చుట్టూ ఓ చిరునవ్వు....

తేనెపట్టు రేగినట్టు...వీణమెట్టు ఒణికినట్టు...

ఝల్లుమంది గుండెల్లో...ఎవరేనువ్వు....

నా మనసుని మైమరపున ముంచిన ఆవాన...

మీకెవరికి కనిపించదు ఏమైనా...ఓ..ఓ....ఓఓఓ..... ||నేను||

చ: చుట్టు పక్కలెందరున్నా గుర్తు పట్టలేక ఉన్నా

అంతమంది ఒక్కలాగే...కనబడుతుంటే

తప్పునాది కాదు అన్నా...ఒప్పుకోరు ప్క్కరైనా..

చెప్పలేను నిజమేదో...నాకూ వింతే

కళ్లను వదిలెళ్లను అని కమ్మిన మెరుపేదో...

చెప్పక కనురెప్పలకే మాటొస్తే....

ఓ...ఓ...ఓఓఓ.... ||నేను||

91. నిలువద్దము నిను

నిలువద్దము నిను ఎపుడైనా ... నువు ఎవ్వరు అని అడిగేనా

ఆ చిత్రమే గమనిస్తున్నా కొత్తగా...

నువు విన్నది నీపేరైనా ... నిను కాదని అనిపించేనా

ఆ సంగతి కనిపెడుతున్నా వింతగా...

నీ కన్నుల మెరిసే రూపం నాదేనా అనుకుంటున్నా

నీ తేనెల పెదవులు పలికే తీయదనం నాపేరేనా

అది నువ్వే అని నువ్వే చెబుతూ ఉన్నా

లర లాయ్ ల లాయ్ లాయ్ లే... (3)

హా.. ప్రతిఅడుగూ తనకు తానే

సాగింది నీ వైపు నా మాట విననంటు నే ఆపలేనంత

భయపడకూ అది నిజమే

వస్తుంది ఈ మార్పు నీ కోతి చిందుల్ని నాట్యాలుగా మార్చగా

నన్నింతగా మార్చేందుకూ నీకెవ్వరిచ్చారు హక్కూ..

నీ ప్రేమనే ప్రశ్నించుకో...ఆ నింద నాకెందుకు

లర లాయ్ ల లాయ్ లాయ్ లే... (3) ||నిలువద్దము||

హా.. ఇదివరకూ ఎద లయకూ ... ఏ మాత్రమూ లేదు

హోరెత్తు ఈ జోరు కంగారు పెట్టేంతగా ...తడబడకూ నను అడుగూ

చెబుతాను పాఠాలు నీ లేత పాదాలు జలపాతమయ్యేట్టుగా

నా దారినే మళ్ళించగా నీకెందుకో అంత పంతం

మంచేతిలో ఉంటే కదా ప్రేమించటం మానటం

లర లాయ్ ల లాయ్ లాయ్ లే... (3) ||నిలువద్దము||

92. నమ్మక తప్పని నిజమైనా

నమ్మక తప్పని నిజమైనా ... నువ్వికా రావని చెబుతున్నా

ఎందుకు వినదో నా మది ఇపుడైనా ఓ

ఎవ్వరు ఎదురుగ వస్తున్నా ... నువ్వేమో అనుకుంటున్నా

నీ రూపం నా చూపుల నొదిలేనా ఓ

ఎందరితో కలిసున్నా ... నేనొంటరిగానే ఉన్నా

నువ్వోదిలిన ఈ ఏకాంతంలోన ఓ

కన్నులు తెరిచే ఉన్నా ... నువ్వు నిన్నటి కలవే అయినా

ఇప్పటికీ ఆ కలలోనే ఉన్నా \\ నమ్మక తప్పని\\

ఈ జన్మంతా విడిపోదే జంట

అని దీవించిన గుడిగంటను ఇక నా మది వింటుందా

నా వెనువెంట నువ్వే లేకుండా

రోజూ చూసిన ఏ చోటైన నను గుర్తిస్తుందా

నిలువున నను తడిమి అలా .. వెనుదిరిగిన చెలిమి అల

తడి కనులతో నిను వెతికేది ఎలా \\ నమ్మక తప్పని\\

నీ స్నేహంలో వెలిగే వెన్నెల్లో ... కొన్నాళ్ళైనా సంతోషంగా గడిచాయనుకోనా

నా ఊహల్లో కలిగే వేదనలో ... ఎన్నాళ్ళైన ఈ నడిరాతిరి గడవదు అనుకోనా

చిరునవ్వుల పరిమళమా ... చేజారిన ఆశల తొలివరమా

నమ్మక తప్పని నిజమైనా

నువ్వికా రావని చెబుతున్నా

ఎందుకు వినదో నా మది ఇపుడైనా ఓ

ఎవ్వరు ఎదురుగ వస్తున్నా

నువ్వేమో అనుకుంటున్నా

రూపం నా చూపుల నొదిలేనా ఓ

93. నమ్మకు నమ్మకు

సీకటమ్మ సీకటి ముచ్చనైన సీకటి ... ఎచ్చనైన ఊసులెన్నో రెచ్చగొట్టు సీకటి
నిన్ను నన్ను రమ్మంది కన్నుగొట్టి సీకటి ... ముద్దుగా ఇద్దరికే ఒద్దికైన సీకటి
పాద్దు పాడుపే లేని సీకటే ఉందిపోనీ ...మన మధ్య రానీక లోకాన్ని నిద్దరోనీ
రాయే రాయే రామసిలక సద్దుకుపోయే సీకటెనకా
నమ్మకు నమ్మకు ఈ రేయిని ... కమ్ముకు వచ్చిన ఈ మాయని ... 2
కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి ... నీ కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
కలలే వలగా విసిరే చీకట్లను \\ నమ్మకు నమ్మకు\\
వెన్నెలలోని మసకలలోనే మసలును లోకం అనుకోకు
రవి కిరణం కనపడితే తెలియును తేడాలన్నీ
నమ్మకు నమ్మకు అరె నమ్మకు నమ్మకు ... నువ్వు నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
ఆకాశం తాకే ఏ మేడకైనా ఆధారం లేదా ఈ నేలలో ... 2
పుడమిని చూడని కన్ను నడపదు ముందుకు నిన్ను ... నిరసన చూపకు నువ్వు ఏనాటికి
పక్కవారి గుండెల నిండా చిక్కనైన వేదన నిండ ... 2
ఏ హాయి రాదోయి నీ వైపు మరువకు అది
నమ్మకు నమ్మకు అరె నమ్మకు నమ్మకు ... ఆహా నువ్వు నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
శీతాకాలంలో ఏ కోయిలైనా రాగం తీసేనా ఏకాకిలా ... 2
మురిసే పువ్వులు లేక విరిసే నవ్వులు లేక ... ఎవరికి చెందని గానం సాగించునా
పదుగురి సౌఖ్యం పండే దినమే పండుగ కాదా ... 2
ఆనాడు వాసంత గీతాలు పలుకును కదా
నమ్మకు నమ్మకు అరె నమ్మకు నమ్మకు
ఆహా నువ్వు నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
నీ కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
కలలే వలగా విసిరే చీకట్లను
నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని

94. నీ నవ్వు చెప్పింది

నీ నవ్వు చెప్పింది నాతో నేనెవ్వరో ఏమిటో

నీ నీడ చూపింది నాలో ఇన్నాళ్ళ లోటేమిటో ...ఓ... లాలలాల ఓ... లాలలాలలా...

నీ నవ్వు చెప్పింది నాతో నేనెవ్వరో ఏమిటో

నీ నీడ చూపింది నాలో ఇన్నాళ్ళ లోటేమిటో

నాకై చాచిన నీ చేతిలో చదివాను నా నిన్నని

నాకై చాచిన నీ చేతిలో చదివాను నా నిన్నని

నాతో సాగిన నీ అడుగులో చూశాను మన రేపుని

పంచేందుకే ఒకరు లేని బతుకెంత బరువో అని

ఏతోడుకీ నోచుకోని నడకెంత అలుపో అని

నల్లని నీ కనుపాపలలో ఉదయాలు కనిపించనీ

నల్లని నీ కనుపాపలలో ఉదయాలు కనిపించనీ

వెన్నెల పేరే వినిపించనీ నడిరేయి కరిగించనీ

నా పెదవిపై నువ్విలాగ చిరునవ్వు పుడుతుందనీ

నీ సిగ్గు నా జీవితాన తొలిముద్దు పెడుతుందనీ

ఏనాడైతే ఈ జీవితం రెట్టింపు బరువెక్కునో

ఏనాడైతే ఈ జీవితం రెట్టింపు బరువెక్కునో

తనువు మనసు చెరి సగమని పంచాలి అనిపించునో

సరిగా అదే శుభముహూర్తం సంపూర్ణమైయ్యేందుకు

మనమే మరో కొత్త జన్మం పొందేటి బంధాలకు

ఆ... లాలలాల ఆ... లాలలాలలా...

నీ నవ్వు చెప్పింది నాతో నేనెవ్వరో ఏమిటో

నీ నీడ చూపింది నాలో ఇన్నాళ్ళ లోటేమిటో

95. నీ నవ్వులే వెన్నెలని

నీ నవ్వులే వెన్నెలని, మల్లెలని హరివిల్లులని.....

ఎవరేవేవో అంటే అననీ ఏం చెప్పను ఏవీ చాలవని .....||నీ నవ్వులే||

చ|| బంగారం వెలసిపోదా నీ సొగసుని చూసి

మందారం మురిసిపోదా నీ సిగలో పూసి

వేవేల పువ్వులను పోగేసి,

నిలువెత్తున పాలబొమ్మని చేసి

అణువణువు వెండి వెన్నెల పూసి,

విరితేనెతోనే ప్రాణంపోసి .....

ఆ బ్రహ్మ నిన్ను మళ్ళీ మళ్ళీ చూసి

తన్ను తానే మెచ్చుకోడా ముచ్చటేసి

(ఇక్కడ నీ నవ్వులే వెన్నెలని, మల్లెలని హరివిల్లులనీ

అనే వాక్యాల ట్యూన్ వాద్య సంగీతంగా వస్తుంది)

ఎవరేవేవో అంటే అననీ

ఏం చెప్పను ఏవీ చాలవని:

చ: పగలంతా వెంటపడినా చూడవు నావైపు

రాత్రంతా కొంటె కలవై వదలవు కాస్సేపు

ప్రతిచోటా నువ్వే ఎదురొస్తావు....

ఎటు వెళ్లలేని వల వేస్తావు

చిరునవ్వుతనీ ఉరివేస్తావు...

నన్నెందుకింత ఊరిస్తావు

ఒప్పుకోవేం నువ్వు చేసిందంతా చేసి

తప్పు నాదంటావా నానానిందలేసి....

''నీ నవ్వులే''

96. నే తొలిసారిగా

ప: నే తొలిసారిగా కలగన్నది నిన్నేకదా

నాకళ్లెదురుగా నిలుచున్నదీ నువ్వేకదా

స్వప్నమా నువ్వు సత్యమా తేల్చి చెప్పవేం ప్రియతమా

మౌనమో మధురగానమో తనది అడగవేం హృదయమా

ఇంతలో చేరువై అంతలో దూరమై అందవా..... స్నేహమా ||నే తొలిసారిగా||

చ: రెక్కలు తొడిగిన తలపు నువ్వే కాదా నేస్తమా

ఎక్కడవాలను చెప్పు నువ్వే సావాసమా

హద్దులు చెరిపిన చెలిమి నువ్వై నడిపే దీపమా

వద్దకు రాకని ఆపకిలా అనురాగమా....

నడకలు నేర్పిన ఆశవు కద తడబడనీయకు కదలిన కథ.....

వెతి మనసుకు మమతే...పంచుమా ..... ||నేతొలిసారిగా||

చ:ప్రేమా నీతో పరిచయమే ఏదో పాపమా

అమృతమనుకొని నమ్మటమే ఒక శాపమా

నీ ఒడి చేరిన ప్రతి మదికి బాధే ఫలితమా

తీయని రుచిగల కటిక విషం నువ్వేసుమా

పెదవులపై చిరునవ్వుల దగా .... కనబడనీయవు నిప్పులసెగ

నీటికి ఆరని మంటలు రూపమా

నీ ఆటేమిటో ఏ నాటికి ఆపవు కదా... నీ బాటేమిటో ఏ జంటకీ చూపవు కదా....

తెంచుకోనీవు పంచుకోనీవు ఇంత చెలగాటమా

చెప్పుకోనీవు తప్పుకోనీవు నీకు ఇది న్యాయమా

పేరులో ప్రణయమా .... తీరులో ప్రళయమా.... పంతమా... బంధమా...

నీ ఆటేమిటో ఏనాటికి ఆపవు కదా....

నీ బాటేమిటో ఏ జంటకీ చూపవు కదా.....

97. పిలిచే పెదవుల పైనా

పిలిచే పెదవుల పైనా.. నిలిచే మెరుపు నువ్వేనా..

పిలిచే పెదవుల పైనా..నిలిచే మెరుపు నువ్వేనా..

నువ్వు చేరీ.. నది ఈ దారి నందనమై విరిసిందా..

తనలో.. ఆనంద లహరి సందడిగా ఎగసిందా..

నడచిన ప్రతీ దారీ నడిగా మరి మురిసి నాలా అవుతుందా..

కాలం నేను మరచీ జ్ఞాపకాల్లో జారిపోయిందా..

లోకం గోకులంలా మారిపోయి మాయ జరిగిందా..

ఊరంతా.. ఊగింతా.. నీ చెంతా.. చేరిందా.. గోవిందా..

పిలిచే పెదవుల పైనా.. నిలిచే మెరుపు నువ్వేనా..

ఈ భావం నాదేనా.. ఈనాడే తోచేనా..

చిరునవ్వోటి పూసింది నవ్వాలనా.. అది నావెంటే వస్తుంది ఎటువెళ్ళినా..

మనసును ముంచేనా.. మురిపించేనా.. మధురమే ఈ లీలా..

నాలో ఇంత కాలం ఉన్న మౌనం ఆలపించిందా..

ఈ కంఠాన ప్రాణం బృందగానం ఆలకించిందా..

ఊరంతా.. ఊగింతా.. నీ చెంతా.. చేరిందా.. గోవిందా..

నా చూపే.. చెదిరిందా.. నీ వీపె.. తరిమిందా..

చిన్ని క్రిష్ణయ్య పాదాల సిరి మువ్వలా..

నను నీ మాయ నడిపింది.. నలువైపులా..

అలజడి పెంచేనా.. అలరించేనా.. లలలను ఈ వేళ..

అదో ఇంద్రజాలం మంత్రమేసీ నన్ను రమ్మందా..

ఎదలో వేను నాదం ఊయలూపీ ఊహ రేపిందా..

ఊరంతా.. ఊగింతా.. నీ చెంతా.. చేరిందా.. గోవిందా..

పిలిచే పెదవుల పైనా నిలిచే మెరుపు నువ్వేనా

98. మిల మిల మెరిసెను

మిల మిల మెరిసెను తార నీ ప్రేమలా

చిలిపిగ కురిసెను ప్రేమా నీ కన్నులా

గాలిలో లాలిలా గానమై ఇలా ... లాలించెలే నన్నే ఓ పాపలా

వేధించెలే నన్నే నీ నీడలా \\ మిల మిల\\

వెచ్చనైన గుండె గిన్నెలో వెన్నలింత దాచి ఉంచకు

పొన్న చెట్టు లేని తోటలో కన్నె వేణువు ఆలపించకు

ప్రేమ అన్నదే ఓ పల్లవైనదీ

పెదవి తాకితే ఓ పాటలే అదీ

ఆమని ప్రేమని పాడే కోయిలా \\ మిల మిల\\

చిలిపిగ కురిసెను ప్రేమా నీ కన్నులా

గాలిలో లాలిలా గానమై ఇలా ... లాలించెలే నన్నే ఓ పాపలా

వేధించెలే నన్నే నీ నీడలా

మౌనమైన మాధవీ లత మావి కొమ్మనల్లుకున్నది

ఎల్లువైన రాగమిప్పుడే ఏకతాళమందుకున్నది

తోచదాయనే ఓ తోడు లేనిదే

కౌగిలింతలే ఓ కావ్యమాయలే

ఎన్నడు లేనిది ఎందుకో ఇలా

మిల మిల మెరిసెను తార నీ ప్రేమలా .. చిలిపిగ కురిసెను ప్రేమా నీ కన్నులా

గాలిలో లాలిలా గానమై ఇలా

లాలించెలే నన్నే ఓ పాపలా

వేధించెలే నన్నే నీ నీడలా

99. మువ్వలా నవ్వకలా

మువ్వలా నవ్వకలా ముద్ద మందారమా

ముగ్గులో దించకిలా ముగ్ద సింగారమా

నేలకే నాట్యం నేర్పావే నయగారమా ... గాలికే సంకెళ్లేశావే

నన్నిలా మార్చగల కళ నీ సొంతమా

ఇది నీ మాయ వల కాదని అనకుమా

ఆశకే ఆయువు పోశావే మధుమంత్రమా

రేయికే రంగులు పూశావే

కలిసిన పరిచయం ఒకరోజే కదా

కలిగిన పరవశం యుగముల నాటిదా

కళ్ళతో చూసే నిజం కాదేమో

గుండెలో ఏదో ఇంకో సత్యం ఉందేమో ... ఓ..ఓ..ఓ..ఓ

నన్నిలా మార్చగల కళ నీ సొంతమా

ఇది నీ మాయ వల కాదని అనకుమా

నేలకే నాట్యం నేర్పావే నయగారమా ... గాలికే సంకెళ్లేశావే

పగిలిన బొమ్మగా మిగిలిన నా కథ

మరియొక జన్మగా మొదలవుతున్నదా

పూటకో పుట్టుక ఇచ్చే వరం ప్రేమేగా

మనలో నిత్యం నిలిచే ప్రాణం తనేగా ... ఓ..ఓ..ఓ..ఓ

మువ్వలా నవ్వకలా ముద్ద మందారమా

ముగ్గులో దించకిలా ముగ్ద సింగారమా

ఆశకే ఆయువు పోశావే మధుమంత్రమా

రేయికే రంగులు పూశావే

నా పెదవులు నువ్వైతే.. నీ నవ్వులు నేనౌతా

నా కన్నులు నువ్వైతే.. కల నేనౌతా

నా పాదం నువ్వైతే.. నీ అడుగులు నేనౌతా

నా చూపులు నువ్వైతే.. వెలుగే అవుతా

చెరో సగం అయ్యాం కదా ఒకే పదానికి

ఇలా మనం జతై సదా శిలాక్షరం అవ్వాలి ప్రేమకీ ||నా పెదవులు||

కనిపించని బాణం నేనైతే.. తియతీయని గాయం నేనౌతా

వెంటాడే వేగం నేనైతే.. నేనెదురౌతా

వినిపించని గానం నేనైతే.. కవి రాయని గేయం నేనౌతా

శ్రుతిమించే రాగం నేనైతే.. జతి నేనౌతా

దివి తాకే నిచ్చెన నేనైతే.. దిగి వచ్చే నిచ్చెలి నేనౌతా

నిను మలిచె ఉలినే నేనైతే

నీ ఊహలు ఊపిరి పోసే చక్కని బొమ్మను నేనౌతా ||నా పెదవులు||

వేధించే వేసవి నేనైతే.. లాలించే వెన్నెల నేనౌతా

ముంచెత్తే మత్తును నేనైతే.. మైమరపౌతా

నువ్వోపని భారం నేనైతే.. నిన్నాపని గారం నేనౌతా

నిను కమ్మే కోరిక నేనైతే.. రారమ్మంటా

వణికించే మంటను నేనైతే.. రగిలించే జంటను నేనౌతా

పదునెక్కిన పంటిని నేనైతే

ఎరుపెక్కిన చెక్కిలి పంచిన చక్కెర విందే నేనౌతా

||నా పెదవులు||

101. నా మనసుకేమయింది

నా మనసుకేమయింది నీ మాయలో పడింది

నిజమా కలా తెలిసేదెలా

నాకూ అలాగే ఉంది ఎన్నో అనాలనుంది

దాచేదెలా లోలోపల

మన ఇద్దరికి తెలియంది ఏదో జరిగే ఉంటుంది

అందుకే ఇంతలా గుండె ఉలికి పడుతు ఉంది ||నా మనసుకే||

చుక్కలే తెచ్చి ఇవ్వనా అంది నీ మీద నాకున్న ప్రేమ

కొత్తగా ఉంది బొత్తిగా నమ్మలేనంత ఈ వింత ధీమ

జంటగా వెంట నువ్వుంటే అందదా నాకు ఆ చందమామ

అందుకే నాకు నువ్వంటే మాటలో చెప్పలేనంత ప్రేమ

పంచుకున్న ముద్దులో ఇలా జతే పడి ... పెంచుకున్న మత్తులో పడి మతే చెడి

గాలితో చెప్పనీ మన మొదటి గెలుపు ఇదని ||నా మనసుకే||

ఎప్పుడు గుండె చప్పుడు కొట్టుకుంటుంది నీ పేరులాగ

ఎప్పుడో అప్పుడప్పుడు గురుతుకొస్తోంది నా పేరు కొద్దిగా

ఒంటిగా ఉండనివ్వదూ కళ్లలో ఉన్నా నీ రూపు రేఖ

ఇంతగా నన్ను ఎవరు కమ్ముకోలేదు నీలా ఇలాగ

లోకమంటే ఇద్దరే అదే మనం అని ... స్వర్గమంటే ఇక్కడే అంటే సరే అని

వెన్నెలే పాడనీ మన చిలిపి చెలిమి కథని ||నా మనసుకే||

102. మల్లెలవానా మల్లెలవానా

మల్లెలవానా మల్లెలవానా నాలోనా ... 2

మనసంతా మధుమాసంలో విరబూసేనా ... 2

కోయిల సంగీతంలా కిలకిలలే వినిపించేనా

తేనెల జలపాతంలా సరదాలే చెలరేగేనా ... విరిసే అరవిందాలే అనిపించేనా

మైమరచే ఆనందాలే ప్రతినిమిషానా \\ మల్లెలవానా\\

చిన్న చిన్న సంగతులే సన్నజాజి విరిజల్లు ... తుళ్లుతున్న అల్లరులే ముళ్లువేసి రోజాలూ

అందమైన అశలే చిందలాడు ఊహలే నందనాల పొదరిళ్ళు

గుప్పెడంత గుండెలో గుప్పుమన్న ఊసులే చందనాలు వెదజల్లు

ఓ...వన్నెల పరవళ్ళూ పున్నాగ పరిమళాలూ

వయసే తొలిచిత్రం చూసే సమయానా

మైమరచే అనందాలే ప్రతినిమిషానా \\ మల్లెలవానా\\

కొమ్మలేని కుసుమాలూ కళ్ళలోని స్వప్నాలూ

మొగలిపూల గంధాలూ మొదలయ్యేటి బంధాలూ

కోరుకున్న వారిపై వాలుతున్న చూపులే పారిజాతహారాలు

అరె ముద్దుగుమ్మ ఎదలో మెగ్గవిచ్చు కథలే ముద్దమందారాలు

హా... నిత్య వసంతాలూ ఈపులకింతల పూలూ

ఎప్పుడూ వసివాడని వనమై హృదయానా

మైమరచే ఆనందాలే ప్రతినిమిషానా \\ మల్లెలవానా\\

మనసంతా మధుమాసంలో విరబూసేనా

కోయిల సంగీతంలా కిలకిలలే వినిపించేనా

తేనెల జలపాతంలా సరదాలే చెలరేగేనా

విరిసే అరవిందాలే అనిపించేనా

మైమరచే అనందాలే ప్రతినిమిషానా

103. మేఘాలలో తేలిపోమన్నది

మేఘాలలో తేలిపోమన్నది ... తూఫానులా రేగిపొమన్నది

అమ్మాయితో సాగుతూ చిలిపి మది

బీట్ ఇన్ మై హార్ట్ ఎందుకింత కొత్తగుంది ... హీట్ ఇన్ మై తాట్ వెంటబడి చుట్టుకుంది

ఓ మై గాడ్ ఏమిటింత కొత్తగున్నది

బీట్ ఇన్ మై హార్ట్ ఎందుకింత కొత్తగుంది ... హీట్ ఇన్ మై తాట్ వెంటబడి చుట్టుకుంది

ఓ మై గాడ్ ఏమిటింత కొత్తగున్నది

హల్లో పిల్లా అంటూ ఆకతాయి ఆనందాలు ... ఆలపిస్తూ ఉంటే స్వాగతాలే సంగీతాలు

ఆడదా నెమలి తీరుగా మనసు ఘుల్ ఘుల్ ఘుల్లుమని

ఆకాశమే హద్దు పావురాయి పాపాయికి ... ఆగే మాటే వద్దు అందమైన అల్లర్లకి

పారదా వరద హోరుగా వయసు ఝుల్ ఝుల్ ఝుల్లుమని

ఓ నమః వచ్చి పడు ఊహలకు ... ఓ నమః కళ్ళువిడు ఆశలకు

ఓ నమః ఇష్టమైన అలజడికి

నచ్చినట్టే ఉంది రెచ్చిపోయే పిచ్చి స్పీడు

వద్దంటున్నా విందే చెంగుమంటూ చిందే ఈడు

గువ్వలా రివ్వు రివ్వున యవ్వనం ఎటుపోతుంది

కట్ట లేక ఈడు నన్ను మెచ్చుకుంది నేడు ... పందెం వేస్తా చూడూ పట్టలేడు నన్నెవ్వడూ

అంతగా బెదురు ఎందుకు మనకు ఎదురింకేముంది

నీ తరహా కొంప ముంచేటట్టే ఉంది ... నా సలహా ఆలకిస్తే సేఫ్టీ ఉంది

ఏంటి మహా అంత జోరు కాస్త నెమ్మది

బీట్ ఇన్ మై హార్ట్ ఎందుకింత కొత్తగుంది ...హీట్ ఇన్ మై తాట్ వెంటబడి చుట్టుకుంది

ఓ మై గాడ్ ఏమిటింత కొత్తగున్నది

బీట్ ఇన్ మై హార్ట్ ...హీట్ ఇన్ మై తాట్

ఓ మై గాడ్

104. కిటకిట తలుపులు

కిటకిట తలుపులు తెరిచిన కనులకు సూర్యోదయం

అటు ఇటు తిరుగుతూ అలిసిన మనసుకు చంద్రోదయం

రెండూ కలిసి ఒకసారే ఎదురయ్యే వరమా ... ప్రేమ ప్రేమ ప్రేమ..ఆ.ప్రేమ

కిటకిట తలుపులు తెరిచిన కనులకు సూర్యోదయం

అటు ఇటు తిరుగుతూ అలిసిన మనసుకు చంద్రోదయం

నిన్నిలా చేరేదాకా ఎన్నడూ నిదరే రాక

కమ్మని కలలో అయినా నిను చూడలేదే

నువ్విలా కనిపించాక జన్మలో ఎపుడూ ఇంక

రెప్పపాటైనా లేక చూడాలనుందే

నా కోసమా అన్వేషణ నీడల్లె వెంట ఉండగా

కాసేపిలా కవ్వించనా నీ మధుర స్వప్నమై ఇలా

ప్రేమ ప్రేమ ..ఆ.ప్రేమ ప్రేమ \\ కిటకిట\\

కంట తడి నాడు నేడు చెంప తడి నిండే చూడు

చెమ్మలో ఏదో తేడా కనిపించలేదా

చేదు ఎడబాటే తీరు తీపి చిరునవ్వే చేరి

అమృతం అయిపోలేదా ఆవేదనంతా

ఇన్నాళ్ళుగా నీ జ్ఞాపకం నడిపింది నన్ను జంటగా

ఈనాడిలా నా పరిచయం అడిగింది కాస్త కొంటెగా

ప్రేమ ప్రేమ ..ఆ.ప్రేమ ప్రేమ \\ కిటకిట\\

రెండూ కలిసి ఒకసారే ఎదురయ్యే వరమా

ప్రేమ ప్రేమ ప్రేమ..ఆ.ప్రేమ

ప్రేమ ప్రేమ ప్రేమ..ఆ.ప్రేమ

ప్రేమ ప్రేమ ప్రేమ..ఆ.ప్రేమ

105. కొంతకాలం కిందట

కొంతకాలం కిందట బ్రహ్మ దేవుని ముంగిట ... రెండు ఆత్మలు వేడుకున్నవి ఓ వరం

రూపు రేఖలు వేరట ఊపిరొకటే చాలట ... ఆ వరాన్నే స్నేహమంటున్నాం మనం

కంటిపాపని కాపు కాసే జంట రెప్పల కాపలాగా ...నిండు చెలిమికి నువ్వూ నేను నీడనివ్వాలి

స్నేహమంటే రూపులేని ఊహకాదని లోకమంతా ...నిన్నూ నన్నూ చూడగానే నమ్మితీరాలి

కొంతకాలం కిందట బ్రహ్మ దేవుని ముంగిట ... రెండు ఆత్మలు వేడుకున్నవి ఓ వరం

బొమ్మా బొరుసులేని నాణేనికి విలువుంటుందా

మనమిద్దరమూ పుట్టుండకపోతే చెలిమికి విలువుందా

సూర్యుడూ చంద్రుడూ లేని గగనానికి వెలుగుటుందా

మన కన్నులలో కొలువుండకపోతే చెలిమికి వెలుగుందా

గలగలమని సిరిమువ్వగా కలతెరుగని చిరునవ్వుగా

నా ఎదలయలే తన మధురిమలై పాడాలి నీ స్నేహం \\ కొంతకాలం\\

వివరిస్తున్నది అద్దం మన అనుబంధానికి అర్థం

నువ్వు నాలాగా నేన్నీలాగా కనిపించడమే సత్యం

నువ్వు చూసే ప్రతి స్వప్నం నా రాతిరి దారికి దీపం

నీ కల నిజమై కనిపించనిదే నిదరించనురా నేస్తం

గెలుపును తరిమే ఆటగా నిలవని పరుగులు తీయగా

మన ప్రాణాలే తన పాదాలై సాగాలి నీ స్నేహం \\ కొంతకాలం\\

రూపు రేఖలు వేరట ఊపిరొకటే చాలట

ఆ వరాన్నే స్నేహమంటున్నాం మనం

కంటిపాపని కాపు కాసే జంట రెప్పల కాపలాగా

నిండు చెలిమికి నువ్వూ నేను నీడనివ్వాలి

స్నేహమంటే రూపులేని ఊహకాదని లోకమంతా

నిన్నూ నన్నూ చూడగానే నమ్మితీరాలి